


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 16 జూలై 2025

పేజీలు 13


చెప్పడానికి సరే వినడానికి అయినా కాసింత కళాపోషణ ఉండాలి కదా.. ఎవరికి ఎర ఈ"యప్ప అన్నది ఆ ప్రాంతము ప్రజలందరికీ తెలుసు అయినా.. జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్య మేల అన్నట్లుగా... ఒక్కో మీడియా ఒక్కొక్క రకంగా వారికి తెలిసినట్లుగా ఈ స్టాంపు కుంభకోణాన్ని కాసింత ఆలస్యమైన తాజా తాజాగా వెలుగులోకి తెచ్చింది.. అయితే ఇందులో కొసమెరుపు ఏమిటంటే గత రెండేళ్లుగా "ఈ"యప్ప బాగానే స్టాంపులు వ్యాపారం చేశాడు అన్నది నిజం.



# ఎవరీ 'ఎర' ఈయప్ప!?

ఉషశ్రీ, మారుతి, అమిలినేని తర్జనభర్జన

సరికొత్త మలుపులతో కేసు సిబి సిఐడి చేతికి?



## అమిలినేని ఫ్యామిలీ పెళ్లి వేడుకల్లో ఎర్రప్ప పాత్రపై గుస గుస?

- కూటమిని కలవర పెడుతున్న ఈ నకిలీ స్టాంపుల కుంభకోణం?
- సందిగ్ధంలో అడుగడుగు సందేహాలేన్నో?

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :**

ఇదే విషయం పోలీసులు అటు అదే టిడిపికి చెందిన మారుతి నాయుడు కూడా చెబుతున్నారు. ఇక అసలు విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే కలకలం రేపుతున్న నకిలీ ఈ స్టాంప్స్ కుంభకోణం రోజుకో మలుపు తిరుగుతుంది. ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు ఆ ప్రాంతంలో మీసేవ కేంద్రాన్ని కొన్నేళ్లుగా నిర్వహిస్తున్నాడు. ఈయనకు అప్పటి వైసీపీ ప్రభుత్వ ముఖ్య నేతలతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మద్దతు కూడా అప్పట్లో ఉండేదని ఆ ప్రాంత వాసులందరికీ తెలిసిన విషయమే. అయితే ఎస్ఆర్ కన్స్ట్రక్షన్ సంస్థకు ఈ నకిలీ స్టాంపులు కుంభకోణానికి

04



### ఛత్తీస్‌ఘడ్‌లో మరణించిన జవాన్ మురళీకి

## పరిటాల సునీత ఘన నివాళి..

**శివపురం గ్రామంలోని జవాన్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చిన సునీత...**

**50వేల ఆర్థిక సాయం, ఇంటి పట్టా, ఇళ్లు, సోదరికి ఉద్యోగం ఇస్తామన్న సునీత..**

**జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామన్న మంత్రి నారా లోకేష్..**

రామగిరి మేజర్ న్యూస్: ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్ పూర్ లో మరణించిన జవాన్ కంచుకుంట మురళీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కనగానపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన సీ.ఆర్.పి.ఎఫ్ జవాన్ కంచుకుంట మురళీ ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం రాయ్ పూర్ లోని 65వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తుండే వారు. ఆర్థిక సమస్యల కారణంతో సోమవారం రోజున తుపాకీతో కాల్చుకొని మరణించాడు. మురళీ భౌతిక

మిగతా 3లో

### గత ఐదేళ్లలో జరిగిన దాడులు,

# అక్రమ అరెస్టులు మర్చిపోము..



**తాడిపత్రి మేజర్ న్యూస్:** గత ఐదేళ్ల వైసిపి పాలనలో మహిళలపై చేసిన దాడులు, అక్రమ అరెస్టులు మేము ఎలా మర్చిపోతాం పెద్దారెడ్డి నిన్ను తాడిపత్రిలోకి అడుగుపెట్టనివ్వం అంటూ మహిళా కౌన్సిలర్లు గళం విప్పారు. ఈ ఖసందర్భంగా జేసీ నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దారెడ్డి రాకకు వ్యతిరేకంగా మహిళా కౌన్సిలర్లకు మద్దతుగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

02

**నిన్ను ఎలా తాడిపత్రిలో అడుగుపెట్టనిస్తాం పెద్దారెడ్డి...**

**టీడీపీ మహిళా కౌన్సిలర్స్**

**ఏంది నీ స్టైల్ తగ్గు...**

**నీకన్నా బండ బూతులు వస్తాయి..!**

**మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**





దివ్య మృతి వెనుక కిమ్స్ సవేరా ఆసుపత్రి

## యాజమాన్యం కారణమా?

**చిన్న వయసులోనే, దివ్య(25) చనిపోవడం, పూర్తి అనుమానాలకు తావిస్తోంది.**

**హాస్పిటల్ సిబ్బందిపై చర్యలు శూన్యం..**

**బడా బాబుల ఒత్తిడిలు ఏమైనా వచ్చాయా.. దివ్య మృతికి కారణం తెలియజేసి, మాకు పూర్తి న్యాయం చేయాలని దివ్య తల్లిదండ్రుల ఆవేదన.**

02


సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

18వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా నేటి దినపత్రిక సూర్య కు పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు

ఇట్లు:
సూర్య విద్యానికేతన్
బుల్లసముద్రం గ్రామం, మడకశిర మండలం.


పి.వి.శిల్ప
ప్రిన్సిపల్
సెల్: 9666770788
8309185278


ఎస్.మల్లికార్జున రెడ్డి
కరస్పాండెంట్
సెల్: 9948359364



సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా రాస్తూ..
ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ..
అలుపెరుగని పోరాటం సాగిస్తూ..
19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
నేటి దినపత్రిక సూర్య
యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్టు సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు


శ్రీ. శ్రీకాంత్ గారు (DM)
RTC డిపో మేనేజర్
హిందూపురం,
శ్రీ సత్యసాయి జిల్లా.

## ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ఎను కొనసాగించాలి

**పామిడి, మేజర్ న్యూస్:** రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు(ఆర్డీటీ) ఎఫ్ సీ ఆర్ఎను కొనసాగించాలని ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు వంకరాజుకాలువ వెంక టేష్ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో సేవ్ ఆర్డీటీ నినాదంతో మం గళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వెంకటేష్తో పాటు సూర్యనారాయణ, కేశవ, శంకర్, రాజ్ కుమార్, మహిళా నాయకురాలు తపాల లక్ష్మి దీక్ష చేపట్టారు.ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ ఫోరం రామాంజనేయులు, బీబీఎస్ ఓబులేసు, ఎంఎస్ఎఫ్ నాగేష్, శివశంకర్ మద్దతు తెలిపారు.

## భక్తుల కొంగు బంగారం పామిడమ్మ

### - ఘనంగా పామిడమ్మ తిరునాల



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణ గ్రామ దేవతగా వెలసిన పామిడమ్మ అమ్మవారు భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలువు దీరారు. మంగళవారం పామిడమ్మ తి రునాళ ఘనంగా జరిగింది. వేకువజామునే అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు. ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయిం చారు. ఆలయ అభివృద్ధి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో అమ్మవారి తిరునాళ జరగడం ఆనవాయితీ వస్తోంది. పట్టణంలోని ప్రజలందరూ అమ్మవారిని దర్శించు కునేందుకు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయ ఆవరణం భక్తులతో కిటకిట లాడిం ది. ఆలయ ఆవరణంలో అంగళ్లు వెలిసి కొనుగోలు దారులతో కిక్కిరిసిపో యింది. తిరునాళను పురస్కరించుకొని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల తోపు లాటలు జరుగకుండా ఎస్ఐ రవి ప్రసాద్ తగిన చర్యలు తీసుకున్నారు.

## ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

### పాల్తూరు, హావలిగి గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలో ప్రతి రైతు తరచూ భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేస్తే పంటల దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయ పరిశోధన కేంద్రం రేకులకుంట ప్రధాన శాస్త్రవేత్త ఎం విజయ శంకర్ బాబు, శాస్త్రవేత్త ఎల్. మాధవి లత, ఎస్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండలంలోని పాల్తూరు, హావలిగి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన శాస్త్రవేత్తలు రైతులతో సమావేశమై వారికి పంటల సస్యరక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. వేరుశనగలో ముఖ్యంగా సూక్ష్మ పోషకాల లోపం ఉందని, జింక్, ఐరన్ లోపం కూడా ఉందని, దీంతో ఆకులు పసుపు రంగులో మారి దిగుబడి తగ్గుతుందని చెప్పారు. లోపం నివారణకు ఫెర్రస్ సల్ఫేట్ , జింక్ సల్ఫేట్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచ్చి కారి చేయాలని తెలిపారు. అదే విధంగా వేరు కుళ్ళు తెగులు నివారణకు అధిక నీటి తడులు ఇవ్వకుండా, అధిక నత్రజని ఎరువులు వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఎం45 3 గ్రాములు లీటర్ నేటికీ లేదంటే హెక్సా కొనిజోల్ 2 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకుంటే ఆకు మచ్చ తెగులు ఉధృతి తగ్గుతుందన్నారు. కందిలో పి ఆర్ జి 176, ఎల్ ఆర్ జి 105 లాంటి మేలైన రకాలు వేసుకుంటే ఎండు తెగులు వంటి రోగాలను పంట తట్టుకుంటుందని, దీంతో అధిక దిగుబడి సాధనకు అవకాశం ఉంటుందని చెప్పారు. సేంద్రీయ ఎరువులైన పచ్చిరొట్ట ఎరువులు జీలుగ వేసుకుంటే భూమి సారవంతం పెరుగుతుందని, పోషకాల లభ్యత పెరుగుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా మట్టి పరీక్షలకు 1032 నమూనాలు సేకరించినట్లు ఏవో హెచ్ పెన్నయ్య వెల్లడించారు. వరి నర్సరీ లో ఐరన్ లోపం ఉందని, దీనివల్ల ఆకులు పసుపు రంగులోకి మారుతాయని, దీని నివారణకు అన్నభేది 5 గ్రాములు లీటరుకు, నిమ్మ ఉప్పు కలుపుకొని పిచికారి చేస్తే వరి నారు ఏపుగా, ఆరోగ్యంగా పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు.

## శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం అమలుపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు మానిటర్ చేయాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్**



శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం అమలుపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం అమలుపై ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ, డిఈలు, ఏఈలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాల్లో ఇతర త్రాగునీటి పథకాలతో పాటు శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం అమలును కూడా ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈలు బాధ్యతగా పర్యవేక్షణ చేయాలన్నారు. శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద 3.83 కోట్ల రూపాయల డబ్బులు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో జమ కావడం జరిగిందని, ప్రభుత్వం నుంచి డబ్బులు రావడంతో కార్మికులు వెంటనే విధుల్లోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని చోట్లకి శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం నీరు వెళ్లేలా చూడాలన్నారు. కింది స్థాయిలో ఎవరు ఉన్నా లేకున్నా పథకాలు అమలు జరిగేలా, కొనసాగేలా చూడాలని, త్రాగునీటి పథకం ఆపేస్తాము అంటే కుదరదన్నారు. పంప్ హౌస్ లో, పైప్లైన్లలో నీళ్లు లేకపోతే అవి పగిలిపోయే అవకాశాలు ఉన్నాయని, పైపులు పగిలిపోతే సంబంధిత కాంట్రాక్టర్ నుంచి రికవరీ చేస్తామన్నారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా రెగ్యులర్ వారిని పిలిపించి పనులు చేసేలా చూడాల్సిన బాధ్యతను ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు తీసుకోవాలన్నారు. శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం అమలుపై ప్రతిరోజూ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఆయా పంప్ హౌస్ లలో సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వచ్చే శనివారం నాటికి వాటిని ఏర్పాటు చేయాలని, సీసీటీవీ కెమెరాల ఫీడ్ స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు కూడా అందించాలన్నారు.

## దివ్య మృతి వెనుక కిమ్స్ సవేరా ఆసుపత్రి యాజమాన్యం కారణమా?

**తల్లిదండ్రులు సుకన్య(45) శంకర (50)దివ్య(25) మృతిపై అనుమానాస్పద మృతిగా ఫిర్యాదు....**

**చిన్న వయసులోనే , దివ్య(25) చనిపోవడం, పూర్తి అనుమానాలకు తావిస్తోంది.**

**యాజమాన్యం ఒత్తిడి వల్లే దివ్య చనిపోయి ఉండవచ్చా?**

**దివ్య చనిపోయి వారం రోజులు..**

**హాస్పిటల్ సిబ్బందిపై చర్యలు శూన్యం..**

**బడా బాబుల ఒత్తిడిలు ఏమైనా వచ్చాయా,, దివ్య మృతికి కారణం తెలియజేసి,మాకు పూర్తి న్యాయం చేయాలని దివ్య తల్లిదండ్రుల ఆవేదన.**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని సవేరా హాస్పిట ల్ లో ముదిగుబ్బకు చెందిన దివ్య (25)నర్సింగ్ పూర్తి చేసి సవేరా ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తూ ఉంది. సవేరా ఆస్పత్రి సమీపంలో హాస్టల్లో ఉంటూ, విధులకు హాజరవుతూ ఉంది.ఈ నెల 9వ తేదీ ఉదయం 9 గంటలకు,దివ్య తల్లిదండ్రులకు కాల్ చేసి వారి,బాగోగులు అడిగి తెలుసుకుంది. ఏం జరిగిందో ఏమో తెలియదు మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రాంతంలో దివ్యకు అనారోగ్యంగా ఉందని ఆసుపత్రి నుంచి ఫోన్ చేశారు. ఉదయం తమ బిడ్డతో మాట్లాడామని అప్పుడు ఏమి చెప్పలేదని ఉన్నఫలంగా దివ్యకు ఏమైందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ముదిగుబ్బ నుంచి దివ్య తల్లిదండ్రులు బయలుదేరి సాయంత్రం సమయానికి సవేరా ఆసుపత్రికి వెళ్లి చూడగా, సవేరా ఆసుపత్రిలో తమ కూతురు దివ్య, నీగతజీవి, జీవచ్ఛవంగా ,గా పడి ఉంది, ఆసుపత్రి సిబ్బందిని నిలదీసి అడిగితే తమకు ఏమీ తెలియదని ఏం జరిగిందో తెలియదని, చెప్పడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన దివ్య తల్లిదండ్రులు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సి.ఐ. జగదీష్ సంఘటన స్థలానికి చేరుకుని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు వాడిని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సీఐ జగదీష్ ని వివరణ కోరగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని ఈ మృతిలో పోస్టుమార్టం రిపోర్ట్ కీలకంగా ఉందని సిఐ జగదీష్ వివరణ ఇచ్చారు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలియజేశారు.





## గత ఐదేళ్లలో జరిగిన దాడులు, అక్రమ అరెస్టులు మర్చిపోము..

▸▸ మొదటి పేజీ తరువాయి

హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలోకి వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని వారి తనయులను ఎట్టి పరిస్థితుల్లో అడుగు పెట్టనిచ్చేదే లేదని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు పార్టీ కార్యక్రమాలు నిశ్చింతగా చేసుకోవచ్చని,అవసరమైతే మా సహకారం కూడా అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అనంతరం రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరికమలమ్మ మాట్లాడుతూ.. ఏ పార్టీ వచ్చినా ఫ్యాక్షన్ చేస్తానని వ్యాఖ్యలు చేసిన పెద్దారెడ్డి తాడిపత్రి కి వస్తే ఇంకెంత మంది జీవితాలు నాశనం అవుతాయో ఒకసారి అందరు గమనించాలని తెలియజేశారు. మహిళలకు స్వేచ్ఛ, అభివృద్ధి, ఆనందం ఒక జేసీ ఫ్యామిలీకే సాధ్యమని ఆమె తెలిపారు. నేడు నేను మాల కార్పొరేషన్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తూ అధికారులతో సమానంగా కూర్చుంటూ, సెక్రటేరియట్ కు వెళ్లడం జేసీ ప్రభాకర్ రెడ్డి నాకు పెట్టిన బిక్ష అని తెలిపారు.

### ఏంది నీ స్టైల్ తగ్గు.. నీకన్నా బండ బూతులు వస్తాయి..!

### : మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

ఏంది నీ స్టైల్ తగ్గు అని వైసిపి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఏర్పాటుచేసిన మహిళల సమావేశంలో నేను మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం లో పెద్దవడుగూరు మండలంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తో కలిసి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేసిన వ్యాఖ్యలను జెసి తిప్పి కొట్టారు. నాకు చేతకాదు అంటూ నాపై బూతులు మాట్లాడుతావా తగ్గు బైరెడ్డి జాగ్రత్త, నీకు రాజకీయ భవిష్యత్తు చాలా ఉంది అంటూ హెచ్చరించారు. నాకు నీకన్నా బండ బూతులు వస్తాయి, నేను మీ ఊర్లో వచ్చి అలా మాట్లాడితే సమాజం ఒప్పుకోదు వ్యతిరేకిస్తుంది అన్నారు.తాడిపత్రి అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తానన్నారు. ప్రజల సహాయ సహకారాలు అందిస్తే తాడిపత్రి ని ఇండియాలోనే నంబర్ వన్ గా అభివృద్ధి చేస్తానన్నారు. తాడిపత్రి నా ప్రాణమని ఊరికి ద్రోహం చేస్తే ప్రజలు క్షమించరని అన్నారు. జేసీ కుటుంబం తాడిపత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు.పెద్దారెడ్డిని వ్యతిరేకిస్తూ మహిళలు ఇంత పెద్ద ఎత్తున రావడం చాలా ఆనందంగా ఉందని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళ కౌన్సిలర్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సింగిల్ విండో అధ్యక్షుడిగా శివశంకర్ యాదవ్

**గుత్తి, మేజర్ న్యూస్ :** తొండపాడు సహకార సంఘం సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడుగా నంద్యాల శివశంకర్ యాదవ్ ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ జారీ చేసిన ఉత్తర్వులలో మండలంలోని గొందిపల్లి గ్రామానికి చేందిన నంద్యాల శివశంకర్ ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ పై నమ్మకంతో తొండపాడు సహకార సంఘం అధ్యక్షుడుగా నియమించిన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటు రైతుల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు.







# కూటమి ఆంక్షలకు భయపడం!

**నార్పలలో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన**

**రీకాలింగ్ తో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం**

**వైసిపి సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్**

**సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:** అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వ రెడ్ బుక్ రాజ్యాంగానికి, వ్యక్తులను టార్గెట్ చేస్తూ విధిస్తున్న అనధికారిక ఆంక్షలకు భయపడే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, సింగనమల వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సింగనమల నియోజకవర్గం నార్పల మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని పోలీసుల ఆంక్షలు అడ్డగింపుల నడుమ విజయవంతం కావడంపై శైలజనాథ్ మాట్లాడుతూ... పోలీసులు పెట్టే ఆంక్షలు అందరికీ ఒకేలాగా ఉంటే బాగుంటుందని అధికారంలో ఉన్న వారికి ఒకలాగా ప్రతిపక్షంలో ఉన్న వారికి ఒకలాగా ఉండడం సరికాదని అన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు నేను ఇచ్చిన నిధులతో నిర్మించినవే, అప్పటినుంచి ఇప్పటివరకు కూడా ఎన్నో రాజకీయ సమావేశాలు అన్నీ ఈ కమ్యూనిటీ హాల్ లోనే జరిగేవి. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వచ్చింది అని ప్రశ్నించారు. పరిపాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, మీరు చేసిన మోసాలను ప్రజల సమక్షంలో లేవనెత్తుతున్నామని నాలుగు గోడల మధ్య జరపవలసిన కార్యక్రమాన్ని అడ్డుకోవడం మీ సూపరిపాలనకు నిదర్శనం. మీరు పెట్టే ఆంక్షలు ఇక్కడ ఏ ఒక్క కార్యకర్త కూడా భయపడదు మీరు ఇలాంటివి ఇంత భయపెడితే అంతలా ఎదుర్కోడానికి ప్రతి వైసిపి కార్యకర్త సిద్ధంగా ఉన్నారు అనే విషయాన్ని మీరు గమనించాలి. ఇలాంటి పిరికిపంద చర్యలు మీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఎప్పుడైతే ఇలాంటి చర్యలకు మీరు పాల్పడ్డారు అప్పుడే మీలో ఏదో తెలియని అభద్రతాభావం మొదలైంది అని అర్థమవుతుది.

మాకేం భయం లేదు మీరు పర్మిషన్ ఇయ్యనంత మాత్రాన మీరు ఏదో సాధించాము అని బ్రమ పడితే అది పొరపాటు. ఇలాంటి సంఘటనలను మీరు ఎన్ని సృష్టించిన ప్రజల పక్షాన పోరాడటానికి కార్యకర్తలకు అండగా వైఎస్ఆర్సిపి పార్టీ ఉంటుంది అనే విషయాన్ని మీ అందరికీ తెలియజేస్తున్నాను. వీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాదర్ వలీ, సత్యనారాయణ రెడ్డి, రఘునాథ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరరావు, జడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు అను బంధ విభాగాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టర్బో జెల్ టెక్నాలజీతో వాటర్ గార్డ్ ఆవిష్కరించిన జెఎస్ డబ్ల్యూ సిమెంట్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారతదేశపు దిగ్గజ గ్రీన్ సిమెంట్ ఉత్పత్తి సంస్థల్లో ఒకటి, డైవర్సిఫైడ్ దిగ్గజం జేఎస్ డబ్ల్యూ గ్రూప్లో భాగం అయిన జేఎస్ డబ్ల్యూ సిమెంట్ కొత్తగా సీహెచ్ వాటర్గార్డ్ సిమెంటును ఆవిష్కరించింది. దక్షిణాదిలోని గృహాల్లో ఎక్కువగా కనిపించే అధిక తేమకు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొనగలిగేలా ఈ విప్లవాత్మకమైన సూపర్ ప్రీమియం, వాటర్-రిపెలెంట్ సిమెంటు రూపొందించబడింది. టర్బో జెల్ టెక్నాలజీ దన్ను గల సీహెచ్ఎ వాటర్గార్డ్, సిమెంటుకు సంబంధించి సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతుంది. దృఢత్వం, మన్నిక, తేమ నిరోధకత్వం వంటి సుగుణాలను ఒకే శక్తివంతమైన ఫార్ములేషన్ రూపంలో అందిస్తుంది. దక్షిణ భారతదేశంలో ఉష్ణమండల వాతావరణం కారణంగా తీవ్రమైన తేమ, తీర ప్రాంతాల్లోని గాలిలో ఉప్పు, భారీ వర్షపాతాల వల్ల కాంక్రీట్ నిర్మాణాల జీవితకాలం తగ్గిపోతుంటుంది. సీపేజీ, చెమ్మ, ఉప్పు వల్ల తుప్పు పట్టడం, తేమ సంబంధిత హాని నుంచి ఇంటికి రక్షణ కల్పించేలా ఈ ప్రత్యేకమైన ‘ సీహెచ్ఎ వాటర్గార్డ్ సిమెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## ఛత్తీస్ఘడ్‌లో మరణించిన జవాన్ మురళీకి పరిటాల సునీత ఘన నివాళి..

▸▸ మొదటి పేజీ తరువాయి

కాయం స్వగ్రామా నికి చేరుకోగానే.. ఎమ్మెల్యే సునీత అక్కడికి చేరుకున్నారు. శివపురం గ్రామంలో జవాన్ మురళి భౌతిక కాయాన్ని సీ.ఆర్.పీ.ఎఫ్ అధికారులతో కలసి సందర్శించారు. జాతీయ జెండాను భౌతిక కాయంపై ఉంచి గౌరవ వందనం సమర్పిం చారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న భార్య ఇతర కుటుంబసభ్యులను ఎమ్మెల్యే సునీత ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తక్షణమే 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు జవాన్ సోదరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇంటి పట్టా, ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి కుటుంబ సభ్యులకు వర్తించే పరిహారాన్ని కూడా త్వరలో అందజేస్తామన్నారు. చిన్న వయసులోనే ఇలా జవాన్ మరణించడం చాలా బాధ కల్గించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జవాన్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పాలిటెక్నిక్ కోర్సుల్లో తుది దశ ప్రవేశాలకు.. ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె అశ్రఫ్ అలీ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పలు కోర్సుల్లో తుది దశ ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. అశ్రప్ అలీ మంగళవారం తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమో ఇన్ సివిల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు తుది దశ షెడ్యూల్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల సివిల్ ఇంజనీరింగ్ శాఖాధిపతి, జనరల్ విభాగం శాఖాధిపతి తో కలిసి ప్రిన్సిపల్ కె. అశ్రఫ్ అలీ మాట్లాడుతూ మొదటి కౌన్సిలింగ్లో హాజరు కాని వారు జూలై 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అర్హత కలిగిన విద్యార్థులు ఆన్లైన్ ఫీజు చెల్లించి హెల్ప్ లైన్ కేంద్రం వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్షన్లు మొదటి కౌన్సిలింగ్, రెండవ కౌన్సిలింగ్ హాజరైన వారు జూలై 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఉరవకొండ మండలం తో పాటు గుంతకల్, వజ్రకరూర్, బెలుగుప్ప, కూడేరు విద్యార్థుల కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన విద్యార్థులకు యశస్వి, ప్రగతి స్కాలర్షిప్స్ కేంద్ర ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయిం బర్స్మెంట్ వెసులుబాటు ఉంటుందని, ప్రత్యేక బస్సు, హాస్టల్ వసతి షరతులకు లోబడి కల్పించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. అశ్రఫ్ అలీ తెలిపారు.

## ప్రభుత్వ ఐటిఐ రెండవ విడత కౌన్సెలింగ్‌కు.. దరఖాస్తు గడువు పెంపు

**ప్రిన్సిపల్ డిజెబి రవీంద్ర కుమార్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఏపీ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో 2025 విద్యా సంవత్సరానికి రెండవ విడత కౌన్సెలింగ్ కు దరఖాస్తు గడువు పెంచినట్లు ప్రిన్సిపల్ డిజెబి రవీంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం కౌన్సిలింగ్ కు సంబంధించి వివరాలను ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఆన్లైన్ వెబ్సైట్ ( ఐటిఐ.ఏపి జిఓవి.ఐఎన్ ) లో 2025 జూలై 21వ తేదీ లోపు ఉరవకొండ ప్రభుత్వ ఐటిఐ నందు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. 2025 జూలై 23వ తేదీ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉదయం 10.30 నుంచి ప్రభుత్వ ఐటిఐ భవనంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. వెరిఫికేషన్ పూర్తి అయిన విద్యార్థులు మాత్రమే ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ సూచించారు. 2025 జూలై 20వ తేదీ సాయంత్రం 5గంటల తర్వాత ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరించబడవని గుర్తు చేశారు. మిగతా వివరాల కొరకు 9985146746, 9949361066 నెంబర్లకు సంప్రదించాలని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ డిజే బి రవీంద్ర కుమార్ తెలిపారు.

## ఘనంగా చిన్న పీర్ల పండుగ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఉరవకొండ రోడ్ లో వెలసిన చిన్న పీర్ల పండుగ మంగళవారం రాత్రి గుండానికి అగ్గి వేసి పీర్ల దేవుళ్లకు వివిధ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కుబడి ఉన్న వారు చక్కర చదివింపులు వెండి కానుకలు దేవునికి సమర్పించు కున్నారు. ఉరవకొండ రోడ్ అంతా విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి యువత ఎంతో ఆసక్తిగా ఉల్లాసంగా భక్తిశ్రద్ధలతో ఈ చిన్న పీర్ల పండుగ ప్రత్యేక జరుపుతున్నారు. బుధవారం సాయంత్రం పీర్లదేవులు ఊరేగింపు తర్వాత ఏటికి బయలుదేరుతారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎన్ ఎన్ పి తాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ చాబాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెంకటేశులను పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, మోహన్ బాబు, టి ప్రభాకర్, సి. నాగరాజు, ఎస్ఎంసి చైర్మన్ లలిత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ లు ఎర్రి స్వామి, తిమ్మప్ప ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళు _న్న వెంకటేశులను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆయన స్థానంలో బదిలీపై వచ్చిన హెచ్ఎం హాజీ భాష ను ఆహ్వానించి, సాదర స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు వెంకటేశులు బడి పిల్లలకు క్రమశిక్షణతో పాటు మెరుగైన విద్యాబోధన చేసినట్లు పాఠశాల ఉపాధ్యాయులు కొనియా డారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎల్సికి నూతన షట్టర్లు ఆలస్యం

**నీటి విడుదలకు ఆటంకం**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు బొమ్మనహల్ మండలాల్లో హెచ్ఎల్సీ ఆయకట్ట కింద వరి సాగు చేసి హెచ్ ఎల్ సి నీటిపైనే ఆధారపడుతున్న వేలాద మంది కుటుంబాలు నూతన షెటర్లు అమర్చడం ఆలస్యం కావడంతో ఆంధ్ర వాటా నీరు విడుదలైన ఆంధ్రాలోకి నీరు ప్రవేశించిన శ్రీ చిక్కనేసర వడియారు చెరువుకు నీటి విడుదల మరమ్మత్తులు నూతన సెంటర్లు ఆలస్యం కావడంతో నీరు విడుదల ఆటంకంగా మారింది. తుంగభద్ర జలాశయం నుండి ఈ నెల 10న హెచ్ఐజికి నీటిని విడుదల చేసిన విషయం తెలిసిందే శనివారం రాత్రికి బొమ్మనహల్ సరిహద్దుల్లోకి 105 కిలోమీటర్ల వద్ద నీటిని అడ్డుకట్ట వేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం ఇంజనీర్ల పర్యవేక్షణ లోపం కారణంగా మరమ్మత్త పనులు అనుకున్నట్లుగా సాగడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 115 నుంచి 138 కిలోమీటర్ల వరకు లైనింగ్ పనులు బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. 18వ తేదీ కూడా నీటి విడుదల అయ్యే అవకాశాలు లేవని బహిరంగంగా రైతులు చర్చించుకుంటున్నారు.. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు జరుగుతున్న పనులను పూర్తిగా అయ్యేలా చర్యలు చేపట్టి రైతాంగానికి ఊరట కలిగించాలని మండల రైతులు కోరుతున్నారు.

## పండ్ల అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆషాడ మాసం మూడో మంగళ వారం సందర్భంగా అమ్మవారికి దేవర్శెట్టి సంతోష్ వారి కుటుంబ సభ్యులు విశేష పూజలు చేశారు. అమ్మవారి మూలమూర్తికి వివిధ రకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి మహా మంగళహారతి తదితర పూజలు గావించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగశ్రీ, రోహిత్, వైభవి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్ద కౌకుంట్ల గ్రామంలో పొలం పిలుస్తోంది**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు కోసం ఎన్నో వ్యవసాయ పథకాలు అమలు చేస్తోందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో ఏఓ రామకృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు కుల్లాయి స్వామి సాగుచేసిన వేరుశెనగ పొలాన్ని రైతులతో కలిసి సందర్శించారు. పంట 60 రోజుల కాలవ్యవ ధిలో ఉందని, వేరుశనగ పంటను శనగ పచ్చ పురుగు, లద్దె పురుగు ఆశించినట్లు తెలిపారు. గ్రామంలో 1000 ఎకరాల్లో కంది పంట సాగు అయిందని, పంట నెల రోజుల వ్యవధి కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటనారాయణ, ఎంపీఈఓ అంజి, ఇన్సూరెన్స్ ప్రతినిధి శ్రీనివాసులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 19న జేఎన్టీయూఏ పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం

**పోస్టర్లు ఆవిష్కరించిన ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు..**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం ఈనెల 19న శనివారం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించనున్నారు. మంగళవారం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు చేతుల మీదుగా ఐఎన్‌టియుఏ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఈ సమ్మేళనం కళాశాల ఆధ్వర్యంలో జరుగుతుందని, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అందరు వచ్చి తమ అనుభవం, జ్ఞానం, అపూర్వమైన గొప్ప అవకాశాన్ని ఇక్కడ పని పనిచేయు చున్న అధ్యాపక బృందానికి, విద్యార్థులందరికీ తమ పూర్వ అనుభవాలను గుర్తు చేసుకుంటూ మార్గదర్శి కంగా సలహాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఈ సమావేశం దశ, దిశానిర్దేశకంగా కావాలని ఆశిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నా రెడ్డి ఈ సమావేశానికి జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల అనంతపురంలో ఏ కోర్సులో చదివిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఎవరైనా రమ్మని అహ్వానిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల అల్యూమిని అసోసియేషన్ సెక్రటరీ ఆచార్య సి.శోభా బిందు, అనేక అనంతపురం చాప్టర్ ఉపధ్యక్ష్యుడు విశ్రాంతి ఆచార్యులు వి. శంకర్, యూనివర్సిటీ పిఆర్ఓ డాక్టర్ బి. ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి




తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని వీరాపురం గ్రామ సమీపంలో 33/11 కే. వి విద్యుత్ ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి విద్యుత్ అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయ, పరిశ్రమలు, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభంతో వీరాపురం, బొందల దిన్నే, కొండేపల్లి, వంగనూరు, బోడాయిపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా నిత్యం విద్యుత్ సరఫరా అవుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడి ప్రభాకర్ రావు, విద్యుత్ ఏఈలు, జడ్పిటిసి రమణమ్మ,విద్యుత్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామస్వామి గుడి వీధిలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి పట్టణంలో మంగళవారం "సుపరిపాలనలో తొలి అడుగు"లో భాగంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి పట్టణ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి అలాగే ప్రభుత్వ అందిస్తున్న పథకాల గురించి మరియు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఆయన పడుతున్న శ్రమ గురించి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంఠ, జేసీ అభిమానులు విశ్వనాథ్, టీడీపీ నాయకులు రామచంద్ర, సుభహాన్, బద్దల రాముడు, గుండా నారాయణ స్వామి, కూన వెంకట స్వామి, నంద్యాల రంగ స్వామి, వంకం రాజు, ఎల్లపు రమణ పామిశెట్టి గోపి, పూలతోట రవి, అన్నం శీనా, రాజు, కరీం, సెల్ పాయింట్ చాంద్ భాషా, ఫైబర్ చందు, తిరుమలేష్, యువరాజ్, వీరేష్, నారాయణస్వామి, అజయ్, చాంద్ భాషా పాల్గొనడం జరిగింది.





## ఎవరీ "ఎర"..ఈయప్ప!?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎలాంటి సంబంధం లేదని ఆ సంస్థ యువ ఎండి అమిలినేని యశ్వంత్ మీడియా ఎదుట ప్రకటించారు. అయితే ఎస్ఆర్ సంస్థ ఎందుకు ఆ ఎర్రప్ప మీసేవ అలియాస్ బాబు వద్ద ఈ స్టాంప్స్ ను కొనుగోలు చేసింది ఇక ఆ ప్రాంతంలో ఈయనకు మించిన మరెవరూ లేరా.. ఈయన గతంలో ఫలానా పాలకులకు ముఖ్య అనుచరుడు అని తెలిసినా కూడా ఈయప్పపై గతంలో ఆరోపణలు ఉన్న ఆయన వద్దే ఈ స్టాంప్స్ ఎందుకు కొనుగోలు చేసింది. అసలు ఎర్రప్ప గురించి తెలియకుండానే పెద్ద మొత్తంలో స్టాంపులు ఎందుకు కొనుగోలు చేశారు? చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుగా తమకు ఎర్రప్పతో పెద్దగా సంబంధాలు లేవని చెబుతూనే ఆ అమిలినేని కుటుంబ పెళ్లి వేడుకల్లో ఈయప్ప సందడి చేసినా ఫోటోలు సోషల్ మీడియాలో ఎప్పుడో వైరల్ అయ్యాయి. అంతర్గత ఆడిట్ లో విషయం వెలుగులోకి వచ్చిన తర్వాతే ముఖ్య నేతలు అంతా నోరు మెదపడం గమనార్హం. ఇందులో మరో కొసమెరుపు ఏమిటంటే కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన అటు వైసిపి వారు ఇటు టిడిపి వారు ఇద్దరు స్పందించారు. అయితే స్పందించాల్సిన మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఈ స్టాంపు కుంభకోణంపై ఎక్కడ పెద్దగా నోరు తెరిచిన దాఖలాలు లేవు. ఆమెకు అప్పట్లో అత్యంత సన్నిహితుడుగా ఈయప్పకు పేరు ఉంది. వైసిపిలోనే అత్యంత పేరుగాంచిన ఈ మీసేవ బాబుతో ఎస్ఆర్ ఇన్ఫ్రా ఈ స్టాంపులు కొనుగోలు చేయడం ఎందుకు, వారి స్వార్థం లేకపోతే అన్నట్లుగా ఆ ప్రాంత ప్రజలు గుసగుస లాడుతున్నారు. అయితే ఏది ఏమైనా కళ్యాణదుర్గం సీఎస్ కు కేసు బదలాయింపు చేయడంతో ఆగిపోకుండా ఏపీ ప్రభుత్వం ఈ స్టాంపు కుంభకోణాన్ని సిబి సిఐడి చేతికి ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలిసింది. అదే జరిగితే గత రెండేళ్లుగా ఈ ఎరప్ప ఎవరితో ఫోన్ సంభాషణలో మాట్లాడారు. అప్పుడు ఎవరికి ముఖ్య అనుచరుడు, ఇప్పుడు ఎవరికి ముఖ్య అనుచరుడు అన్నది సుస్పష్టంగా తెలిసిపోతున్నట్లు తెలిసింది. మరింత సమాచారంతో ఈ స్టాంపు కుంభకోణం లో అసలు పాత్రధారులు, సూత్రధారులు ఎవరు అన్నది వివరించే ప్రయత్నం "మేజర్ న్యూస్" చేస్తుందని తెలియజేస్తున్నాము.




# జలకన్య ఎగ్జిబిషన్‌పై ఎందుకో అంత ప్రేమ

**ఫౌండేషన్ లేకుండా ప్రమాదకరంగా అమ్యూజ్మెంట్..**

**క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించని అధికారులు...**

**ప్రశ్నార్థకంగా భద్రత ప్రమాణాలు..**

**అయినా అనుమతలిచ్చేందుకు సన్నాహాలు..? బాహటంగా చెబుతున్న నిర్వాహకులు..!!**

**అధికారుల బాధ్యతారాహిత్యం కారాదు అనంత ప్రజలకు మూల్యం..**







అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అనంతపురం రుద్రంపేట జాతీయ రహదారి 44 సమీపంలో ఏర్పాటు చేసిన బెంగళూరు సన్ ఫన్ వారి జలకన్య ఎగ్జిబిషన్ పై జిల్లా అధికారులకు ఎందుకో అంత ప్రేమ. ఎగ్జిబిషన్లో ఉన్న జైంట్ విల్ కావచ్చు, బ్రేక్ డాన్స్ కావచ్చు, అన్నిటికీ మించి ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్న సునామి అమ్యూజ్మెంట్ కావచ్చు ఇలా జలకన్య ఎగ్జిబిషన్ లో ఏర్పాటుచేసిన ప్రతి ఆట పరికరానికి ఎలాంటి ఫౌండేషన్ లేకుండా ప్రమాదకరంగా ఉంది. అయినా అధికారులు తమకు అన్ని విధాల అనుమతులు ఇచ్చేందుకు పూర్తిస్థాయిలో సన్నాహాలు పూర్తయ్యాయని నిర్వాహకులు బాహాటంగానే చెబుతుండడం వెనక ఆంతర్యం ఏమిటో..?

### అధికారుల బాధ్యతారాహిత్యం కారాదు అనంత ప్రజలకు మూల్యం..

జలకన్య ఎగ్జిబిషన్ కు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా అనుమతులు ఇస్తే అది ముమ్మాటికి జిల్లా అధికారుల బాధ్యత రాహిత్యమే అవుతుంది. అలాంటి అధికారుల బాధ్యతరాహిత్యం కారాదు అనంత ప్రజలకు మూల్యం అని అనంతవాసులు అంటున్నారు. ఎంటర్టైన్మెంట్ ముఖ్యమే కానీ.. అంతకుమించి ప్రాణాలు మరింత ముఖ్యం అన్న విషయాన్ని అధికారులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. ఎందుకు ఇంతగా జలకన్య ఎగ్జిబిషన్ విషయంలో ప్రజలు భయపడుతున్నారని ఆరాతీస్తే.. భద్రత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడమే అని స్పష్టంగా తెలుస్తోంది. 2018 సంవత్సరంలో అనంతపురం జూనియర్ కళాశాలలో జరిగిన జైంట్ విల్ ప్రమాదం ఒక కారణమైతే.. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో వరస ప్రమాదాలకు గురవుతున్న సునామి ఎంయూజ్మెంట్ పరికరం ఇంకొక కారణం. ఇలా జలకన్య ఎగ్జిబిషన్ లో ఫిట్నెస్ లేని పరికరాలు యంత్రాలు ఉన్నాయన్నది విస్పష్టం.

### జిల్లా కలెక్టర్ సార్ దృష్టి సారించాలి..

జలకన్య ఎగ్జిబిషన్లో ఉన్న అమ్యూజ్మెంట్ ఫిట్నెస్ పరికరాలను అధికారులు మాత్రమే పరిశీలిస్తే సరిపోదు వాటిని ఇంజనీరింగ్ నిపుణులు కూడా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కలెక్టర్ సార్ గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని జలకన్య ఎగ్జిబిషన్ ఫిట్నెస్ సర్టిఫికెట్ మంజూరు పై ప్రత్యేక దృష్టి సారించాలని.. మరోసారి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు అనంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# విద్యార్థుల దుస్తుల కుట్టు కూలి విడుదల ఎప్పుడు..?

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా అందజేసిన దుస్తులకు ప్రభుత్వం వాటికి సంబంధించిన కుట్టుకూలి ఎప్పుడు విడుదల చేస్తుం దని విద్యార్థుల తల్లితండ్రులు ఎదురుచూస్తున్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని 2062 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 1,36,935 విద్యా ర్థులు చదువుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలలకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమంలో భాగంగా దుస్తులతో పాటు బూట్లు, బెల్టు, పుస్తకాలు, బ్యాగులు తదితర వాటిని సరిపడా చేసింది. పాఠశాల ప్రారంభమైన తరువాత ఆయా తరగతుల విద్యార్థులకు జిల్లాలోని 32 మండలాల పరిధిలో కల పాఠశాలల్లో విద్యార్థులకు అధికారులు నూతన వస్త్రాల ను అందజేశారు. విద్యార్థులకు వస్త్రాలను అందజేసిన ప్రభుత్వం వాటికి కుట్టు కూలీ కింద ఒక్కొక్క జతకు 120 రూపాయలు చెల్లిస్తామని తెలిపింది. శ్రీ సత్యసాయి జిల్లాలో 1,36,935 విద్యార్థుల కు మండల స్థాయి అధికారులు నూతన వస్త్రాలను అందజేశారు. విద్యార్థులకు సంబంధించిన దుస్తులను కుట్టడానికి బహిరంగంగా టైలర్లు ఒక్కొక్క జతకు 500 నుంచి 700 రూపాయలు తీసుకుం టుండగా, ప్రభుత్వం కేవలం 120 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని



ప్రకటించింది. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు దాటినప్పటికీ విద్యార్థుల వస్త్రాలకు సంబంధించిన కుట్టుకూలీని ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయలేదు. జిల్లాలోని అందరు విద్యార్థులకు కుట్టుకూలి దాదాపు 50 లక్షల వరకు విడుదల కావాల్సి ఉంది. పాఠశాలల నుంచి వస్త్రాలను పొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కుట్టుకూలికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. ఈ విషయంపై "సూర్య ప్రతినిధి" శ్రీ సత్యసాయి జిల్లా ఎస్ఎస్ఏ ఏపీసి దేవరాజ్ ను వివరణ కోరగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ ద్వారా దుస్తులు మాత్రమే అందాయని, దుస్తుల కుట్టుకూలికి సంబంధించిన నిధులు విడుదల కాలేదని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత ఆయా పాఠశాలలకు సమాచారం ఇచ్చి అందజేస్తామన్నారు.

# గ్రాప్లింగ్, రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో బ్లూ మూన్ విద్యార్థుల ఘన విజయం



కదిరి, మేజర్ న్యూస్:ఈనెల 12,13 తేదీల లో తిరుపతిలో నిర్వ హించిన గ్రాప్లింగ్, రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా విద్యా ర్థులు ప్రతిభ చాటారు.ఈ పోటీల్లో బ్లూమూన్ స్కూల్ విద్యార్థులు విష్ణువర్ధన్, మనోహర్, గ్రాప్లింగ్ విభాగంలో మూడో స్థానం సాధించి మెడల్స్ సాధించారు.అలాగే బ్లూమూన్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎం. నికిత బాయి రెజ్లింగ్ పోటీలో రెండో స్థానాన్ని కైవసం చేసు కుని పతకంతో నిలి చారు. ఈ విజయం సందర్భంగా జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన మంచి శివశంకర్ విద్యార్థులను అభినం దిస్తూ మాట్లాడుతూగ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీ లు విద్యార్థులకు చదు వు పరంగా, ఉద్యోగ అవకాశాల పరంగా, శారీరక దృఢత్వం పరంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ విజ యాలకు శ్రమించిన కరాటే మాస్టర్ షేక్షావలి ని కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మాధవ రెడ్డి, పిఈటీ రామాంజుల రెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.

# అవకాశాల సద్వినియోగంతోనే సత్ఫలితాలు

## ప్రశంసా పత్రం అందజేసిన డా విజయసాయి కుమార్



అనంతపురం, మేజర్ న్యూస్ : అవకాశాలు సద్వినియోగం చేసుకున్నపుడే సత్ఫలితాలు వస్తాయని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ అన్నారు. ఈ దినం ప్రపంచ నైపుణ్యం దినోత్సవం సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి నగర్ లోని సాయి వృత్తి శిక్షణ కేంద్రం కంప్యూటర్ శిక్షణ పొందినటు వంటి విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చే భాధ్యత విద్యార్థులపై ఉందని అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో లబ్ధి పొంది లక్ష్యాలను సాధించాలని ఆకాక్షించారు. పేద విద్యార్థుల కొరకు సాయి ట్రస్ట్ గత 25 సంవత్సరాలుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు దాదాపు 25వేల మందికి శిక్షణ అందించి దాదాపు 17వేల మందికి వివిధ రంగాలలో ఉపాది అవకాశాలు కల్పించమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రాఘవేంద్ర, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# 16లోగా పోస్టల్ ఖాతాకు ఎన్‌పిసిఎల్ లింకు నమోదు చేసుకోవాలి

**–జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి వి. రామాంజనేయులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో 2025–26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న తల్లి వందనం పథకంకు అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థులు ఈనెల 16లోగా పోస్టల్ ఖాతా, లేదా బ్యాంకు ఖాతాను తెరిచి తప్పనిసరిగా ఎన్ పి సి ఎల్ లింకు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి వి రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లి వందనం రెండో విడత రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 10న విడుదల చేసిందని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన మార్గ నిర్దేశకాలు జారీ చేసి, పోస్టల్ సిబ్బందితో సంప్రదించి కళాశాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, విద్యార్థులను ఖాతా తెరవడానికి, తల్లివందనం పథకం లబ్ది అర్హులైన ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకో వాలని కళాశాలల యాజమాన్యాలను, విద్యాశాఖ అధికారులకు డిడి తెలియజేశారు.

# కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ నైపుణ్య కోర్స్ పోస్టర్ ఆవిష్కరించిన ఏడిపిఎస్ఏ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతిగాంచిన కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్ వారితో ఎ డి పి ఎస్ ఏ ఒప్పందం చేసుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో మంగళవారం కృష్ణ ప్రదీప్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్ వారి నైపుణ్య కోర్స్ పోస్టర్లు ఏడిపిఎస్ఏ జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఉమ్మడి జిల్లా సిఐర్ఓ రవిచంద్ర రెడ్డి, నగర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర తదితరులు అనంతపురం టాలెంట్ స్కూల్ లో ఆవిష్కరించారు. అకాడమీ డైరెక్టర్ డాక్టర్ భవాని శంకర్, అకాడమిక్ సీఈవో విశ్వనాథ శర్మ, టాలెంట్ స్కూల్ మినర్వా స్కూల్ ప్రిన్స్ ఆఫ్ ది స్కూల్ రఘు సైనిక్ స్కూల్ రూట్స్ పబ్లిక్ స్కూల్ రామన్ స్కూల్ సరస్వతి విద్యానికేతన్ స్కూల్ జ్ఞాన సరస్వతి స్కూల్ లలో నైపుణ్య కోర్స్ వివరాలు, ఎన్ సి ఈ ఆర్ టి సిలబస్ పై 8, 9, 10వ తరగతి విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించారు.



# వైకాపా విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి..

**– మాజీమంత్రి శైలజానాథ్**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై ఇంటింటి ప్రచారం చేస్తామని వైకాపా సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ తెలియజేశారు. శింగనమల మండల కేంద్రంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో వైకాపా పార్టీ మండల కన్వీనర్ పూల ప్రసాద్ ఆధ్వర్యంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంపై వైకాపా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూ సంక్షేమం అంటే ఏమిటో రాష్ట్ర ప్రజలకు గడిచిన ఐదేళ్లలో వివిధ పథకాలతో వైయస్ జగన్మోహన్ రెడ్డి చూపించారని అన్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వారి మాటలు విని చాలామంది నష్టపోయారని తెలిపారు.చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించా లని, కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు మొదలుకుని రైతన్నల వరకు అందరూ మోసపోయారని తెలిపారు.ప్రజల్లో ఉంటూ,ప్రజల పక్షాన నిలవాలని తెలిపారు.అక్రమ కేసులకు ఎవ్వరూ భయపడవద్దని,ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని, చట్టపరంగా పోరాడదామని తెలియ జేశారు. ఇంటింటికి ప్రచారంతో పాటు కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన



వైకాపా విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని శైలజానాథ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తరిమెల గోకుల్ రెడ్డి, బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, కొప్పెర్ల గొల్లారెడ్డి, గురుమూర్తి రెడ్డి, అమరనాథ్ రెడ్డి,తరిమెల భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి నీలం భాస్కర్ , వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి,నూర్ మహమ్మద్,మర్తాడు అలీభాష, పత్తి లక్ష్మీనారాయణరెడ్డి, గాండ్ల నరసయ్య, జెల్లి గోపీ యాదవ్ , మునీంద్ర, మురళి, పరంధామ రెడ్డి, వెంకట నారాయణ, శ్రీకాంత్ రెడ్డి,పెద్ద వెంకటప్ప,డాక్టర్ శివశంకర్ రెడ్డి,బెస్త గోపాల్ ,బోయ రాజు, బోయ నాగ, రాధాకృష్ణా రెడ్డి, నరసింహా, శివయ్య, బండి శీనా, కురుబ బాలకృష్ణ, వైకాపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామ సభలు నిర్వహించండి..

**– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: అర్హులైన వారిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పి4 కార్యక్రమం పై సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ పి4 సర్వేలో ఎంపికైన బంగారు కుటుంబాలను పునఃపరిశీలన చేసేందుకు ప్రతి మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 15నుండి 25 తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈ సభలందు ఇప్పటికే ఎంపికైన బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి అర్హులైన వారిని జాబితాలో చేర్చడం, అనర్హులైన వారిని జాబితా నుండి తొలగించాలన్నారు. అర్హులైన వారి తుది జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయపు నోటీసు బోర్డు నందు ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నుండి వచ్చిన తమ్మిశెట్టి సాయి సాత్విక్, సిపిఓ విజయ్ కుమార్, డిఆర్‌డిఏ– జి ఎం నాగరాజు, జివిస్డబ్ల్యుఎస్ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, డివిఏపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభివృద్ధిని డైవర్ట్ చేయాలని వైసీపీ ప్రయత్నాలు

**– వడ్డే సిమెంట్ పోలన్న**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు ప్రస్తు తం రాష్ట్రంలో జరుగుతున్న బ్రహ్మాం డమైన అభివృద్ధిని ప్రజల దృష్టికి దూరంగా ఉంచేందుకు ఉద్దేశపూ ర్వకంగా విమర్శలు చేస్తున్నారని టీడీపీ నేత వడ్డే సిమెంట్ పోలన్న ఆరోపిం చారు. కూటమి ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధిని డైవర్ట్ చేయడానికి మాజీ ముఖ్యమంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా మచిలీపట్నం, పామర్రు లో నిర్వహిం చిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో.. చీకట్లో కనుసైగ చేస్తే, రెండో కంటికి తెలియకుండా వేయాలి, తెల్లారగానే వెళ్లి పరామర్శిస్తూ.. అని రెచ్చగొట్టే ఈ వ్యాఖ్యలు హింసను ప్రోత్సహించేలా ఉన్నాయన్నారు. అక్కడ ఉన్న ఎస్పీ , డీఎస్.పి, సీఐ, ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు "ఒక మాజీ మంత్రి మాట్లాడితే చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఎందుకు అని ప్రశ్నించారు. ఇది వైసిపి ప్రభుత్వమా.. కూటమి ప్రభుత్వమా అని పోలీసులకు హెచ్చరించారు. ఇది పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ , పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధికి పెట్టుబడులు భారీగా వస్తున్న సందర్భంలో ఇలాంటి విష యాలను డైవర్ట్ చేయడానికి పెట్టుబడులు రాకూడదనే ఉద్దేశంతోనే రెచ్చగొట్టే విధంగా వైసిపి నేతలు ప్రవర్తిస్తున్నారని తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ..

**- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందిస్తూ నీతివంతమైన కాలనీ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని ధర్మవరం నియోజకవర్గం పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మంగళవారం పట్టణంలోని 1వ వార్డులోని గూడ్స్ షెడ్డు కొట్టాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ఇంటింటికీ వెళ్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. ఏ ఇంట్లో ఎంత మందికి ఎన్ని పథకాలు వచ్చాయన్నది వివరించారు. ఏడాది కాలంలో మీరు చూసిన అభివృద్ధి కొంతేనని.. ఇంకా నాలుగేళ్ల సమయంలో మరింత అభివృద్ధి చూస్తారన్నారు. సంక్షేమ పథకాలు అందించడం మాత్రమే ప్రభుత్వం లక్ష్యం కాదని.. అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరగాలని అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులు కూడా పూర్తి చేయాలనే లక్ష్యాలు ఉన్నాయన్నారు. వీటిన్నింటికీ ప్రజల సహకారం అవసరమని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిసే సుధాకర్ 1వ వార్డు ఇంచార్జ్ రాళ్ళపల్లి షరీఫ్, వీరన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం దిశగా పని చేయండి

**--ఆర్ డి ఓ మహేష్**



**తాడిమరి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాడు ఆర్డీవో మహేష్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఆయన తాసిల్దారు మండల సర్వేయర్లు వీఆర్వోలతో కలిపి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతుల యొక్క సమస్యలు పరిష్కారం దిశగా మీరు పని చేయాలని అదేవిధంగా రైతులకు తనకున్న భూములు ఆన్లైన్లో హెచ్చుతగ్గులుగా ఉన్నాయని వారికి బ్యాంకు రెన్యువల్ ఇతర ఇతర సమస్యలకు ఇబ్బంది లేకుండా వారికి సహకరించి ప్రభువైన పత్రాలను అందజేయాలని అదేవిధంగా తల్లికి వందనం నందు ఒకే ఎల్ పి నెంబర్ లో ఉన్న రైతులకు మొత్తం భూమి చూస్తున్నందువల్ల తల్లికి వందనంకు వారు అనర్హుల జాబితాలో చూపుతున్నారని ఈ సమస్య చాలా ఎక్కువగా ఉందని ఈ సమస్యపై జేసీ దృష్టికి తీసుకెళ్లినట్టు అదే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు త్వరలోనే దీనికి పరిష్కార మార్గం వస్తుందని అదేవిధంగా ఇలా భూమి ఎక్కువ ఉన్నవారికి తాసిల్దార్ ధృవపత్రం అందజేసిన వారికి తల్లికి వందనం నగదు అకౌంట్లో జమ అవుతున్నట్లు త్వరలోనే అందరికీ అందుతుందని ఆయన తెలిపారు అదే విధంగా సిబ్బందికి ఎవరైనా తాసిల్దార్ కార్యాలయంలో సర్వీసులకు లంచం తీసుకోరాదని అట్లా లంచం తీసుకున్నట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇందులో ఏ అధికారిని ఉపేక్షించేది లేదని వారు తెలిపారు లంచం తీసుకోవడం ఇవ్వడం రెండు నేరమే అని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ భాస్కర్ రెడ్డి తాసిల్దార్ సిబ్బంది వీఆర్వోలు మండల సర్వేయర్లు పాల్గొన్నారు

# బాలికల వసతి గృహంలో ఆర్ఓ ఏర్పాటు



**చెన్నై కొత్తపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోఉన్న సోషియల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం లో 100 బాలికల కు త్రాగునీరు కోసం సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 లీటర్స్ సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఒక్క లక్ష ముప్పై వేల రూపాయలు (1, 30,000) కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సి బులిటీ క్రింద సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారు డొనేట్ చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జే.ప్రతాప రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ జిల్లా లో అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల లో మౌలిక సదుపాయాలు కల్పించడం లో ఎంతో కృషి చేస్తోంది అన్ని ఈ రోజు ప్రతాప రెడ్డి ఆర్వో వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమలో వసతి గృహం వార్డెన్ శ్యామల ,హాస్టల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్లకొండయ్యపల్లిలో పొలం పిలుస్తోంది




**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ నిర్వహించారు , ఈ కార్యక్రమంలో ఎ డి ఎ ఖరీఫ్ లో జరగబోయే %జు%- పంట నమోదు ప్రాముఖ్యతను మట్టి నమూనా సేకరణ మరియు పంటల బీమా పథకం గురించి వివరంగా తెలియజేయడమైనది. ప్రస్తుతం వేరుశనగ పంటలో వచ్చే చీడపీడలు వ్యాధులు వాటి యజమాన్యం నియంత్రణ పద్ధతులు రైతులు తెలుసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరంగా తెలియ జేయడమైనది. రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను తెలియజేయడమైనది. రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు .

# ఉద్యాన పంటలలో అంతర పంటలను సాగు చేయండి

**-జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** రైతులు ఉద్యాన పంటలలో అంతర పంటలు సాగు చేసి అధిక లాభాలు గడించవచ్చునని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ సూచించారు . మంగళవారం మండల పరిధిలోని మరూరు , హంపాపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ హాజరై రైతులకు సూచనలు సలహాలు అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉద్యాన పంటలలో మినుములు అంతర పంటగా సాగు చేయడం వలన అధిక దిగుబడి వస్తుందని , రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విత్తన వేరుశనగ కాయలను సద్వినియోగం చేసుకోవాలని ,అన్నదాత సుఖీభవ సంబంధించి గ్రీవెన్స్ ఏమన్నా ఉన్నట్లు అయితే నమోదు చేయించుకోవాలని,అదేవిధంగా కౌలు చేసే రైతులు కౌలు కార్డులు చేయించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య, ఏఈఓ రంజిత, పేర్సి, ఎంపీఈఓ రాధ , పద్మ రైతులుపాల్గొన్నారు



# నాన్నగారి ఆశయాలను కొనసాగిస్తాను..

**-ఉమర్ ముక్తార్**

**-ఘనంగా ప్రజానేత చమన్ సాబ్ 65వ జయంతి...**



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ జడ్పీ చైర్మన్ ప్రజానాయకుడు చమన్ సాబ్ 65వ జయంతిని మండలంలోని ఆర్ కొత్తపల్లి గ్రామంలో చమన్ సాబ్ కుమారుడు టిడిపి యువ నాయకుడు ఉమ్మర్ ముక్తార్ చమన్సాబ్ సతీమణి రమీజా ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం చమన్ సాబ్ ఘాటును పూలమాలతో అలంకరించి నివాళులర్పించారు. తరువాత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా చమన్ సాబ్ కుమారుడు ఉమర్ ముక్తార్ మాట్లాడుతూ నాన్నగారి ఆశయాలను కొనసాగిస్తానని రాష్ట్రంలోని దూదేకుల కులస్తులను ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలను బలోపితం చేస్తూ మేము కూడా వారి అభివృద్ధికి తోడ్పాటును అందించి ప్రజల్లో అనునిత్యం ఉంటామని తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తామని పార్టీ కార్యకర్తలను ప్రజలను సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్, బళ్లారి జెడిఎస్ నాయకులు మున్నా, అనంతపురం జిల్లా నూర్ భాషా సంఘం నాయకులు రామగిరి మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# కాటికోటీశ్వరుడి ఊరేగింపు

**-వర్షాల కోసం ఐదు గ్రామాల్లో ప్రత్యేక పూజలు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** వానలు లేక ప్రజలు అల్లాడుతున్న ప్రస్తుత తరుణంలో, శ్రీ శ్రీ కాటికోటీశ్వరుడిని ప్రసన్నం చేసుకోవడానికి ఐదు గ్రామాల్లో ఆయన ఊరేగింపును ఘనంగా నిర్వ హించారు. వర్షాలు కురిసి, పాడిపంటలు సమృ ద్ధిగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతో షాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాం క్షిస్తూ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని చేపట్టా రు. మం గళవారం ఉదయం కాటికోటీశ్వరుడి ఊరేగింపు ప్రారంభమై, బొడ్రాదుల మీదుగా ఎర్రా యిపల్లి, అనంతసాగరం, లింగారెడ్డిపల్లి, రాఘవంపల్లి, ఈదలముష్టూరు గ్రామాలను సందర్శించింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. భజన బృందాలు “హరే రామ, హరే కృష్ణ”, “ఓం నమశ్శివాయ” వంటి నినాదాలతో ఐదు గ్రామాలలో భజనలు చేస్తూ స్వామివారి ఊరేగింపును మరింత శోభాయమానంగా నిర్వహించాయి. ఈ సంవత్సర పూజా కార్యక్రమంలో భాగంగా, ఈదలముష్టూరు ధర్మకర్త, గ్రామ పెద్దలు, మరియు భజన బృందంలోని నలుగురు సభ్యులు కలిసి స్వామివారి ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజల కష్టాలు తీరాలని వారు స్వామివారిని ప్రార్థించారు. ఈ ఊరేగింపు ద్వారా గ్రామస్తులంతా కలిసికట్టుగా వర్షం కోసం ఆకాంక్షించడం విశేషం.

# డాక్టర్ కావాలనే ఆ చిన్నారి కలను నెరవేరుస్తాం

**- తల్లిదండ్రులు లేని చిన్నారి చదువుకు అండగా నిలిచిన బీజేపీ**




**ధర్మవరం మేజర్ న్యూస్:** నాకు తల్లిదండ్రులు లేరు సార్... కానీ నేను డాక్టర్ కావాలనుకుంటున్నాను. నాకు చదువు అవసరం... మీరు నాకు సహాయం చేయండి ఇదే మాటలతో ఒక చిన్నారి ధర్మవరం పట్టణంలో గల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయాన్ని ఆశ్రయించింది. మాటలు చిన్నవిగా ఉన్నా, ఆలోచన గొప్పది. లక్ష్యం స్పష్టమైనది. ఆ చిన్నారి ఆత్మవిశ్వాసాన్ని గమనించిన మంత్రి కార్యాలయ సిబ్బంది, మంత్రి కి ఈ విషయాన్ని తెలియజేయగానే వెంటనే స్పందించిన మంత్రి, అమ్మాయిని ధర్మవరం ఏపీ మోడల్ స్కూల్లో చేర్పించాల్సిందిగా మంత్రి కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఆమెను వెంటనే ఇంటర్మీడియట్ ప్రవేశం కల్పించారు. కేవలం విద్య ప్రవేశమే కాకుండా, విద్యార్థిని తన చదువును అడ్డంకులే లేకుండా కొనసాగించేందుకు కావాల్సిన పుస్తకాలు, యూనిఫామ్‌లు, ఇతర అవసరాలన్నింటినీ కూడా సమకూర్చారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జిహరీష్ బాబు స్వయంగా ఆ బాలికకు దుస్తులు అందజేశారు.

## ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణంతో పాటు కదిరి రూరల్ మండలం లో ఉన్న ఎరువులు షాపులను, పురుగు మందుల దుకాణాలను మంగళ వారం కదిరి ఏడిఏ జె. సనావుల్లా, కదిరి వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా న్యూ శ్రీనివాస ఫర్టిలై జర్స్, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేయగా ఆ దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు , ప్రధాన సర్టిఫికెట్లు ఈ-పాస్ మిషన్, స్టాక్ రిపోర్టు పరిశీలించగా అందులో 3.795 మెట్రిక్ టన్నుల ఎరు వులకు సంబంధించి ప్రధాన సర్టిఫికెట్లు, లైసెన్సులో ఇంక్లూజన్ చేయలేదని తేలిద న్నారు. 3.795 మెట్రిక్ టన్నుల ఎరువుల ధర 7,56,000రూపాయల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. రైతులు ఎరువుల గాని, పురు గు మందులు, విత్తనా లు కొనడానికి వస్తే ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా విక్రయిం చినా, రికార్డులు సరిగా నమోదు చేయకపోతే, రైతులకు ఎరువులు తీసుకున్న పుడు రసీదులు ఇవ్వకపోయినా, రికార్డు పూర్వకంగా దొరికితే చట్టపరమైన చర్యలు ఎరువుల దుకాణం దారులకు, పురుగుమందుల దుకాణం దారులకు, విత్తన దుకాణం దారులకు హెచ్చరిం చడం జరిగింది.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణం లోని 20వ వార్డులో 90,92,96వ బూత్ లలో వార్డు ఇంచార్జ్ సాలంకి హనుమంత రావు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వడం జరుగుతోందని, అలాగే పథకాలు అమలు చేయనున్నట్లు వివరించారు. ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ కదిరి నియోజ కవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నా రని తెలియజేశారు. పట్టణాభివృద్ధిని మరింత వేగంగా అభివృద్ధి కృషి చేయడం జరుగుతుం దన్నారు సందర్భం గానే ఇంటింటా కరప త్రాలను కౌన్సిలర్ తో పాటు టిడిపి నాయ కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 90వ బూత్ కన్వీనర్ ఇద్దె రఘునాథరెడ్డి,92వ బూత్ కన్వీనర్ శ్రీనివాసులు,96వ బూత్ కో కన్వీనర్ కార్తీక్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ కన్వీనర్‌గా ఎర్రకేసి

### - ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి పల్లె ఎమ్మెల్యే సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : స్థానిక బుక్కపట్నం తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ గా కనుముక్కల కేశప్ప(ఎర్ర కేసి) ను ఎన్నిక చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారిక ప్రకటన చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వినయ విధేయతలతో కృషి చేసిన కనుముక్కల కేశప్ప కృషి ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కేశప్ప కృషికి తగిన గౌరవం దక్కిందని బుక్కపట్నం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ కన్వీనర్ ఎర్ర కేసి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి బుక్కపట్నం తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ గా నియమించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అహర్నిశలు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని కనుముక్కల కేశప్ప తెలియజేశారు.

## మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

### వ్యవసాయ అధికారి తిమ్మప్ప..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని భక్తరహళ్లి, జిల్లెలగుంట,గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు. అనంతరం గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి మొక్కజొన్నకు కత్తెర పురుగు ఆశించిందని దాని నివారణకు ఎకరాకు 100 గ్రాముల ఏమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు ఈనెల17, 18 తారీఖున మంచి పదునైన వర్షపాత సూచన కలదని వేరుశెనగ మరియు కంది పంటలను సాగు చేయొచ్చని తెలిపారు. వేరుశనగ ఎకరాకు 60 కేజీల విత్తనం ఉపయోగించాలని కిలో విత్తనానికి రెండు ఎమ్.ఎల్.కాన్ఫిడార్ అనే మందును కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి ని తెలిపారు వేరు కుళ్ళు తెగులు నివారణకు మంకజెడ్.అనే మందు ఒక కిలో విత్తనానికి మూడు గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు అనంతరం ప్రకృతి సేద్యంలో సాగుచేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్,అసిస్టెంట్ సృజన్,ప్రకృతి సేద్య విభాగ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం

అగళి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన అగళిలో ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ నందు ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా జూలై 15 వ తేదీన ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం జరపాలని 2014లో ప్రకటించింది. యువతకు ఉపాధి,చదువుకు తగ్గ మంచి పని, వ్యవస్థాపకత కోసం నైపుణ్యాలను సమకూర్చడం లో వ్యూహాత్మక ప్రాధాన్యతలను ఈ ఉత్సవాల సందర్భంగా మరింత ముందుకు తీసుకు వెళ్లారు. ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం యువకులు, సాంకేతిక వృత్తి విద్య, శిక్షణ సంస్థలు యజమానులు కార్మికుల సంస్థలు, విధాన నిర్ణేతలు, అభివృద్ధి భాగస్వాముల మధ్య సంభాషణకు ఒక ప్రత్యేక అవకాశాన్ని ఇస్తుంది అని తెలియజేశారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ ఉపాధ్యాయ బృందం , ఒకేషనల్ టీచర్ చంద్రబాబు నాయుడు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్. వొకేషనల్ టీచర్లు బ్యూటీ అండ్ వెల్నెస్ ఆర్. నాగరత్నమ్మ ,ఐటీ అండ్ ఇన్సర్సే షన్ చంద్రబాబు నాయుడు , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 అధికారం స్వీకరించిన వేడుక



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3160 కు చెందిన నూతన గవర్నర్ ఆర్టీ ఎన్. ఎం.కె. రవీంద్ర మరియు జిల్లా బృందం 2025-26 అధికారం స్వీకరించిన వేడుకఈ నెల 13న చిత్రదుర్గంలోని శ్రీ తిరుమల కల్యాణ మంటపంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది రోటరీ అంతర్జాతీయ థీమ్ యునైట్ ఫర్ గుడ్ డిస్ట్రిక్ట్ థీమ్ విక్టరీ వాయిజర్స్ గా ప్రకటించబడింది. ఈ కార్యక్రమానికి పుణ్యస్మరణీయ సమక్షంగా శ్రీ సచిదానంద సరస్వతి మహాస్వామి (విశ్వ వాసవి జగద్గురు మహాసంస్థానం, శ్రీ వాసవి పీఠం) ఆశీర్వచనం అందించారు. ప్రత్యేక అతిథిగా ఏ కె ఎస్ ఫ్లైట్ లెఫ్టినెంట్ కె.పి. నాగేష్ రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ 2025-27, జోన్స్ 4 అండ్7 హాజరై గవర్నర్‌గా రవీంద్ర ను అధికార బాధ్యతలకు నియమించారు. కార్యక్రమాన్ని గత సంవత్సర గవర్నర్ డా సిఏ సాధు గోపాలకృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా పిడిజి కె. మధుప్రసాద్ డిస్టిక్ లర్నింగ్ ఫసిలిటేటర్ పి డి జి పి.ఎస్. శంభులింగప్ప డిస్టిక్ కౌన్సిలర్ అండ్ అడ్వైజర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని జోన్ల అసిస్టెంట్ గవర్నర్లు ( ఏ జీ )లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. జోన్ 6కి చెందిన ఆర్‌టిఎన్. ఎన్.ఎస్. సుమంత్ నంబూరి ఈ వేడుకలో అసిస్టెంట్ గవర్నర్ పదవిలోకి ఆహ్వానించారు. ఈ మహాసభలో పలు రోటరీ క్లబ్ నూతన లీడర్లు కూడా తమ బాధ్యతలు స్వీకరించారు. డిజి ఇ ఆర్‌టిఎన్. పి. కేశవ్ రెడ్డి (గవర్నర్ 2026-27), డిజి ఎన్ ఆర్‌టిఎన్ త్రివిక్రమ్ జోషి (గవర్నర్ 2027-28), ఆర్‌టిఎన్ ఉమేశ్ వీరన్న తుప్పాడ, డిస్టిక్ ఎక్స్యూటివ్ సెక్రటరీ, ఆర్‌టిఎన్. పిహెచ్‌ఎఫ్. ఎచ్. కిరణ్ కుమార్, ఏజీ చిమ్మలదుర్గ, జోన్ ఆతిథ్య స్వాగతం అందించిన వారు ఆర్‌టిఎన్. పిహెచ్‌ఎఫ్. ఏ.ఎం. భాగ్యలక్ష్మి, ప్రెసిడెంట్, రోటరీ క్లబ్ చిత్రదుర్గ, ఆర్‌టిఎన్. పిహెచ్ఎఫ్. శశిధర గుప్తా, ఎన్ ప్రెసిడెంట్, చిత్రదుర్గ ఫోర్ట్ ఆర్‌టిఎన్ దిల్షాద్ ఉనీసా ప్రెసిడెంట్, చిత్రదుర్గ నార్త్ఆ రటిఎన్ దా రఘు కృష్ణమూర్తి కె డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆర్ఐడి 3160. ఈ కార్యక్రమాన్ని ఆనంద భరితంగా ఆవిష్కరించిన ఈ సంఘటన, డిస్ట్రిక్ట్ 3160లో కొత్త ఆశయాలు, శక్తి , సేవా సంకల్పానికి నాంది పలికింది.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణకు 1600 పోస్ట్ కార్డులతో లేఖ

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉడుగూరు గ్రామం నందు ఆర్డిటి ఫారిన్ కాంట్రిబ్యూషన్ యాక్ట్ అనుమతులు పునరుద్ధరించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు గ్రామ ఆర్డిటి సిడిసి సభ్యులు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో కేంద్రమంత్రికి 1600 లేఖలతో ఈనెల 16వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఈ కార్యక్రమం అందరి సహకారంతో విజయవంతం చేయాలని అలానే విద్యార్థులు భాగ్యస్వామ్యంతో ఉద్యమం ఉవ్వెత్తున పోస్ట్ కార్డులను రాయడం జరిగిందని ఆర్డిటి అభిమాన సంఘాల నాయకులు దేవరాజు, లోకేష్, శంకర్, నాగరాజు, గంగాధర్, చిదానంద, చంద్ర ప్రసాద్, నిర్మల, మంజమ్మ, శివమ్మ తదితరులు తెలియజేశారు.

## పట్టణంలో కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



మడకశిర మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణం లోని నాలుగవ వార్డులో తెదేపా పట్టణ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమ కరపత్రాలను ప్రజలకు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు నాగరాజు, క్లస్టర్ కన్వీనర్ బేగార్లపల్లి రవి, జనరల్ సెక్రటరీ తిమ్మరాజు, కౌన్సిలర్ హనుమంతు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, 9వ వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్, మాజీ వైస్ చైర్మన్ ఓబన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమేష్, వాణిజ్య విభాగాల అధ్యక్షులు కట్టా కిషోర్, నీలకంఠాపురం ఆది, నియోజకవర్గ చిరు పవన్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జన సైనికులు వెంకటేష్ గుప్తా, యూనిట్ ఇంచార్జ్ మారుతి, భూతి ఇంచార్జ్ ఈశ్వర్ చారి, కో బూత్ ఇంచార్జ్ ప్రణీత్ కుమార్, శ్రీరామ్, స్టోర్ డీలర్ సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల తనిఖీ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండలంలోని కొండక మర్ల మినీ సెంటర్ తోపాటు మండల కేంద్రంలోని అంగన్వా డి 1,3 కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థు ల విద్యాభ్యాసంతో పాటు రికార్డులను ఆమె తనిఖీ చేశారు. పీడీతోపాటు సిడిపిఓ గాయత్రి సూపర్వైజర్లు విజయ కుమారి, సత్యవతి, గంగాదేవి, సిబ్బంది లక్ష్మి తో పాటు అంగన్వాడి కార్యకర్తలు జయమ్మ ఆశీర్వాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండుమల గ్రామపంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం..



మడకశిర మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మడకశిర మండలం.కె,గుండుమల గ్రామపంచాయతీ నందు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు పథకాల గురించి వివరిస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని కరపత్రాలు అందజేస్తూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేసిన తెదేపా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు,బూత్ ఇంచార్జ్ లు,మరియు ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ అధ్యక్షులతో పాటు మాజీ సర్పంచ్ చంద్రప్ప,మడకశిర మండల కన్వీనర్,కళ్ళు మరి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 19న స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలి

## – వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని మండల, గ్రామ స్థాయి అధికారులు ఒక్కొక్క బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీరో పావర్టీ పీ4 కార్యక్రమం కింద జిల్లాలో 54 వేల మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సి ఉందని, ఇందుకోసం మార్గదర్శకుల గుర్తింపు వేగంగా చేపట్టాలన్నారు. ప్రతిరోజు 3,000 మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనేలా చూడాలని, ప్రతి మండలం నుంచి 100 మంది, మున్సిపాలిటీ నుంచి 200 మంది బంగారు కుటుంబాలను ప్రతిరోజూ దత్తత తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్లు, వ్యాపారవేత్తలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని, ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్నారు.



జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలలో భాగంగా తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ చైల్డ్ ఈకేవైసీ పెండింగ్, గ్రీవెన్స్ పెండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 19వ తేదీన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కింద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఈనెల 19వ తేదీన ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కింద స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూలై నెల "అంతం – ప్లాస్టిక్ కాలుష్యం" అనవసరమైన ప్లాస్టిక్‌లు మరియు సంబంధిత కాలుష్యాన్ని నివారించాలనే థీమ్ తో వచ్చే శనివారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం వేయించాలని ప్రకటనలు చేయించి శనివారం రోజున ఏఏ కార్యక్రమాలు ఏ ప్రదేశాలలో జరుగుతాయో తెలియజేసి అందరూ ఇందులో పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నివారించడం వంటి పనులు చేయాలన్నారు. ఐఈసి యాక్టివిటీలను మండల, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించాలని, ఆరోజు క్లాత్ బ్యాగులను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# హాస్టల్లోని విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకోవాలి

## – డ్యూటీ సమయంలో తప్పనిసరిగా హాస్టల్లో ఉండాలి – మెను అమలు, సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

## – జిల్లా సాంఘిక సంక్షేమ వార్డెన్ల సమావేశంలో డిడి వి. రామాంజనేయులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతి పొందుతున్న ప్రతి విద్యార్థిని వార్డెన్లు తమ సొంత పిల్లలుగా చూసుకోవాలని ఆ శాఖ డిడి వి. రామాంజనేయులు సూచించారు. మంగళవారం నగరంలోని బీసీ స్టడీ సర్కిల్ సమావేశ భవనంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్ డబ్ల్యూఓలు, వార్డెన్లతో డిడి రామాంజనేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే హాస్టల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పమన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీరు కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల హాస్టల్లో విద్యార్థులకు తమ పరిధిలోని పిహెచ్ సి వైద్యులతో తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిడి తెలిపారు. జిల్లాలో 34 సాంఘిక సంక్షేమ హాస్టల్లో రెండో విడత మరమ్మత్తుల పనులను



జరుగుతున్నాయని, ఈ పనులను వేగంగా పూర్తి అయ్యేలా వార్డెన్లు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి మూడవ శనివారం తప్పనిసరిగా హాస్టల్ లో స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ హాస్టల్ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచిం చారు. వార్డెన్లు తమ గ్రామ, మండల పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లతో కలిసి తల్లివందనం పథకం అందని విద్యార్థుల వద్దకు వెళ్లి వెంటనే బ్యాంకు ఖాతాలు, పోస్టల్ ఖాతాలకు ఎన్పీసీఎల్ లింకు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెల చివరి తేదీన తప్పనిసరిగా సివిల్ రైట్స్ డే తమ పరిధిలో ఏదో ఒక గ్రామ పంచాయతీలో తహసిల్దార్ , అధికారులతో కలిసి పాల్గొనాలన్నారు. ప్రతి సోమవారం మండల, నియోజకవర్గ ఆర్డీవో పరిధిలో జరిగే స్పందన కార్యక్రమంలో వార్డెన్లు తప్పనిసరిగా ఇకనుంచి హాజరుకావాలని, జిల్లా కలెక్టర్ ఇటీవల జరిగిన సమావేశంలో ఆదేశించారని, దీనిని తప్పనిసరిగా వార్డెన్లు పాటించాలని సూచించారు. వార్డెన్ లు తప్పనిసరిగా ప్రతినెల ఆప్కాస్ ఎంప్లాయిస్ డ్యూటీ సర్టిఫికెట్ 18వ తేదీనే అందజేయాలని తెలియజేశారు. వార్డెన్లు ఎవరూ విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించవద్దని, జిల్లా కలెక్టర్ ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అడుగుతున్నారని, రికార్డులన్ని టిని పక్కాగా నిర్వహించాలని, ఎవరు కూడా తమ వైపు తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని డిడి తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఎస్ డబ్ల్యూఓలు దామోదర్ రెడ్డి, రామ్మోహన్, శ్రీనివాసులు, సూపరిడెంట్ శంకర్, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద హల్కూరు గ్రామం ఎంపిక..

## – జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద శ్రీ సత్యసాయి జిల్లాలోని అమరాపురం మండలంలో గల హల్కూరు గ్రామం సెకండ్ ఫేస్ లో ఎంపిక కాబడిందని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం క్రింద ఎంపిక కాబడిన ఆ గ్రామం అభివృద్ధి కొరకు కన్వర్జెన్స్ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన క్రింద శ్రీ సత్యసాయి జిల్లాలో అమరాపురం మండలంలో గల హల్కూరు గ్రామం సెకండ్ ఫేస్ లో ఎంపిక కాబడిందని,ఆ గ్రామం అభివృద్ధి కోసం రూ.20 లక్షలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. వీటితో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కన్వర్జెన్స్ క్రింద పై నిధులను గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్ గా వాడుకుంటూ ఇంతకు ఐదు రెట్లు పనులు ఆ గ్రామంలో చేసి ఆదర్శ గ్రామం గా తీర్చి దిద్దడానికి గాను విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ ఆమోదం కొరకు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా అంగన్వాడీ భవన నిర్మాణం, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు,ఎస్సీ కాలనీ లో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మరియు ఎస్హెచ్ జి రిసోర్స్ సెంటర్ కొరకు విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్, డిఆర్డీఏ పిడి నర్సయ్య, ఎల్డిఎం రమణ కుమార్, డీఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి, డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డిప్యూటీ సిఈఓ లు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి లో బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష ఆధ్వర్యంలో అగళి, మధుడి బిసి బాలుర హాస్టల్ విద్యార్థులతో మంగళవారం ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.

అగళి లోని బీసీ హాస్టల్ నుంచి గ్రామం పురవీధుల గుండా ర్యాలీగా వెళ్లి ప్లాస్టిక్ నిషేధంపై ప్లే కార్డులు, బ్యానర్లు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ కు నో చెప్పండి ప్రకృతిని రక్షించండి, పర్యావరణాన్ని ప్రేమించండి, ప్లాస్టిక్‌ను నివారించండి, ప్లాస్టిక్ మానేద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని రాసి ఉన్న ప్లే కార్డులను పట్టుకుని పలు నినాదాలు చేస్తూ మండల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నిషేధించాలని గుడ్డ లేదా నారసంచులు వాడాలని సూచించారు. ప్లాస్టిక్ ను వాడకం వల్ల కేన్సర్ బారిన పడే అవకాశా ముందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమి నీరు గాలి కాలుష్యం అవుతున్నాయని తెలిపారు.



# 31న సిపిఐ జిల్లా మహాసభల బహిరంగ సభ

**-సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పిలుపు**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని రహమత్పురం నుండి అంబేద్కర్ భవనం వరకు సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఐ మహాసభల ర్యాలీ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ భవనం వద్ద జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు జబిఉల్లా, రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ భవనం హద్దు నందు ప్రతినిధుల మహాసభ వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన ధర్మవరం పట్టణంలో భారీ బహిరంగ సభ సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి. రామచంద్రయ్య, జగదీష్, తదితర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇంటికో మనిషి శాఖకు ఒక బండి సిపిఐ మహాసభల జయప్రదంకు కదిలి రావాలని పేదల పక్షాన నిరంతరం పోరాడేది ఎర్రజెండా నేనని ఎర్ర జెండా పేదల జెండా కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోస్తూ ఆ వర్గాలకు వెన్నుదన్నుగా ఉంటూ నిత్యం పోరాడే జెండా అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ సీనియర్ నాయకులు డి.బాబు, సహాయ కార్యదర్శులు ఇస్మాయిల్, మారుతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు రవికుమార్, చలపతి, సమీవుల్లా, కమల్ భాష, జబివుల్లా, సురేష్, ముత్యాలప్ప, చాంద్ బాషా, శ్రీనివాసులు, నౌషాద్, సబిరా, ముంతాజ్, అనూష, కస్తూరి, లింగారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల న్యాయమైన

# డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనంత జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, టెన్షన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెద్దన్న గౌడ్, శిలా జయరామప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో పాటు ప్రవేశపెట్టిన వ్యాలిడేషన్ అమెండ్మెంట్ రద్దు చేయాలని, ఈ సవరణ అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. కేంద్రంలో ఎనిమిదవ పే కమిషన్ , రాష్ట్రంలో 12వ పే కమిషన్ వెంటనే నియమించాలని, ఐ ఆర్ ను ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలు, డి ఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, పెన్షనర్లకు కాంప్రెన్సి వెల్త్ ఇన్సూరెన్స్ కి మామూలు చేయాలని, రైల్వే, హిమాల టికెట్లలో సీనియర్ సిటిజెన్ రాయితీ తిరిగి అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు కమ్యూనికేషన్ రికవరీ కాలన్ని 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాలకు తగ్గించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, నగర కార్యదర్శి మనోహర్ రెడ్డి , సిఐటియు నాయకులు రాజమోహన్, వెంకటనారాయణ, మద్దతు తింటారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, కోశాధికారి సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు రమణ, రామకృష్ణ, గుత్తి, గుంతకల్ , ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్నతోనే సంక్షేమం -ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

పామిడి, మేజర్ న్యూస్ : సీఎం చంద్రబాబునాయుడుతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్య మని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని 9, 13వ వార్డులలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ తో కలిసి ఎన్డీయే ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి పలుకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుం టూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కలియ తిరిగారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినప్పటికీ సంక్షేమం, అభివృద్ధిలో వెనకడుగు వేయలేదన్నారు. పిం ఛన్లు, రాయితీపై వంటగ్యాస్, తల్లికి వందనం వంటి ఎన్నో సంక్షేమ ఫలాలను అం దజేశారన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించనున్నారన్నారు. ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలను, పట్టణా లను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. సంక్షేమ ఫలాలు అంతుతున్నాయా..? లేదా..?, ఈ ప్రభుత్వ పాలన ఎలా ఉందని స్వయంగా అడిగి తెలుసుకుంటూ కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి , సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, రామాంజనేయులు నా యక్, మోహనకృష్ణ, శ్రీరాములు, వెంకటరమణ, హమాలీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# ధర్మవరంలో స్కూల్ టోర్నమెంట్



**- సీజన్ 3 ఘనంగా ప్రారంభం**

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో స్కూల్ టోర్నమెంట్ – సీజన్ 3 కబడ్డీ, క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, హరీష్ బాబు ప్రా రంభించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,ఇలాంటి క్రీడా పోటీలు విద్యార్థులలోని క్రీడా ప్రతిభను వెలికితీసే విశిష్ట వేదికలు. ప్రతి బాలబాలిక తమ శారీరక దృఢతతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు కీలకం. ఈ టోర్నమెంట్ ద్వారా భవిష్యత్తులో ధర్మవరం నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతిభను ప్రదర్శించే అథ్లెట్లు, క్రికెటర్లు, కబడ్డీ ఆటగాళ్లు ఎదగాలన్నది మా ఆశయం. మొదటి రోజే కబడ్డీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. క్రికెట్ పోటీలు కూడా యువతలో స్ఫూర్తిని నింపుతున్నాయి. ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవసరమైన అవకాశాలు, సదుపాయాలు కల్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని హరీష్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మశ్రీ, పి.ఈ.టి. లు రాము, భాస్కర్, ప్రత్యూష, మల్లేష్, రమేష్, కోచ్ పృథ్వి, రాజశేఖర్, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కోటగడ్డపెద్దమ్మకు ఘనంగా బోనాల సమర్పణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని యాదవవీదిలో పెద్దమ్మతల్లికి బోనాల మహెూత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోటగడ్డ పెద్దమ్మ ఆలయ కమిటి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహెూత్సవంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆలయ పూజారి రాంప్రసాద్ అమ్మవారిని వివిధ రకాల ఆకులు, అభరణాలతో అలంకరించి పూజలు చేసి అర్చనలు, అభిషేకాలు చేపట్టారు. మహిళా భక్తులు బోనాలను తలపై ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# రైలు కిందపడి చేనేత కార్మికుడి ఆత్మహత్య



**ధర్మవరం మేజర్ న్యూస్:**పట్టణంలోని పోతుకుంట బ్రిడ్జికింద గల రైల్వే పట్టాలపై మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. హిందూపురం రైల్వే హెడ్కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని సాయి నగర్కు చెందిన మల్లప్ప (53) కూలిమగ్గం నేస్తూ జీవిస్తున్నాడు. అయితే మల్లప్ప రైలు కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలుపట్టాలపై మృతదేహం ఉన్నట్టు రైల్వే కీ మెన్ సమాచారం ఇచ్చాడు. దీంతో ధర్మవరంలోని సం ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి స్థానికుల ద్వారా గుర్తిం చామన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ఆస్పత్రికి తరలించారు. మల్లప్ప మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. మృతునికి బార్యప్రమీల, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు ఆయన తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం : సాకే శంకర్

శింగనమల,మేజర్ న్యూస్ : అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని శింగనమల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సాకే శంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్సీలకు అత్యధికంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీ ఏదైనా దేశంలో వుందంటే అది కాంగ్రెస్ పార్టీనే అని తెలియజేశారు.దేశంలో అత్యధికంగా గృహాలు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలియజేశారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరికి అందించడమే కాక పేదలకు ఏటువంటి ఇబ్బంది లేకుండా వారు ఏక్కడికి వలసలు పోకుండా వారి కోసం ప్రత్యేకంగా దేశ వ్యాప్తంగా మహాత్మ జాతీయ ఉపాధిహామి పథకం తీసుక రావడం జరిగిందని తెలియజేశారు.పేదల కోసం ఆరోగ్యశ్రీ పథకం,అందరు చదవాలనే సంకల్పంతో ఫీజు రీయంబర్ మెంట్ దేశ వ్యాప్తంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలియజేశారు. మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీ టికెట్ తోనే 2004, 2009 ఎన్నికలలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని తెలియజేశారు. ఆయన వైకాపా లోకి వెళ్ళిపోవడంతో ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి తనపై నమ్మకంతో శింగనమల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ గా ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, జిల్లా ఓబీసీ ఛైర్మన్ రామ్ చరణ్ యాదవ్ , జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్,గంగరాజు, నారాయణస్వామి, సంజీవులు,శివారెడ్డి, నరసింహారెడ్డి, సూరి, ప్రభుదాస్ , రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ మహోత్సవం టొయోట మెగా ఎక్స్ చేంజ్ మేళా ప్రారంభం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో రేషన్ మార్కెట్ ఎదురుగా రిలయన్స్ పెట్రోల్ బంక్ పక్కన హర్ష టొయోటా వారి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామీణ మహోత్సవం టొయోట మెగా ఎక్స్ చేంజ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ గ్రామీణ మహోత్సవంలో ఏ కంపెనీ వాహనమైన ఎక్స్ చేంజ్ చేయబడుతుందని, ఈ గ్రామీణ మహోత్సవంలో ఫ్రీ సర్వీసింగ్ క్యాంపు నిర్వహించారని, ఈ ప్రత్యేకమైన ఆఫర్లను ఈ అవకాశాన్ని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కర్ణ సాగర్ రెడ్డి, టిడిపి నాయకులు దుర్గా నవీన్, మోదాశివ, చంద్రమోహన్ యాదవ్, టయోటా సేల్స్ జనరల్ మేనేజర్ గంగిరెడ్డి మరియు వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీఓ కార్యాలయం తనిఖీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ కేంద్రంలోని ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయాన్ని ఐసిడిఎస్ పిడి నాగమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ తనిఖీలో భాగంగానే కార్యాలయంను తనిఖీ చేశానని తెలియజేశారు. శింగనమల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్ వైజర్లు,అంగన్వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రాజెక్టు పరిధిని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేలా చూడాలని తెలియజేశారు. సిబ్బందికి ఎటువంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకవస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. అంగన్వాడీ కార్యాలయాలకు ప్రహరీ గోడలు లేని వాటికి ప్రహరీ గోడలు నిర్మిస్తామని తెలిపారు. పెండింగ్ లోని అంగన్వాడీ భవనాలను పూర్తి చేయిస్తామని తెలియజేశారు.మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేస్తామని తెలిపారు.తనిఖీ చేసినప్పుడు అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు లేకపోయినా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన శాఖపరమైన చర్యలు తప్పవని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ చల్లా లలిత,సూపర్వైజర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట పెన్షనర్ల ఆందోళన..




పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆందోళన నిర్వహించింది. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కదిరి, హిందూపురం, పెనుకొండ, మడకశిర, ధర్మవరం తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యులు,జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పెన్షనర్లు పాల్గొన్నారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రామకృష్ణయ్య, జనరల్ సెక్రెటరీ నాగార్జున శెట్టి, రాష్ట్ర సెక్రెటరీ ఆత్మ రెడ్డి, జేఏసీ చైర్మన్ లింగ రామమోహన్ తాలూకా ప్రతినిధులు మాట్లాడుతూ పెన్షనర్ల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం డిఆర్ఓ విజయసారధి కి వినతి పత్రం సమర్పించినారు.కేంద్ర ప్రభుత్వ ఫైనాన్స్ బిల్ తో పాటు ప్రవేశపెట్టిన పెన్షన్ వెలిడేషన్ అమెండ్మెంట్ రద్దు చేయాలని, ఈ ఫైనాన్స్ బిల్లు అమలులోనికి వస్తే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కూడా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లును అమలు కాకుండా నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో 8వ పే కమిషన్ వెంటనే నియమించాలని , రాష్ట్రంలో 12వ పే కమిషన్ వెంటనే నియమించాలన్నారు. పెండింగులో ఉన్న డిఆర్ బకాయిలు తక్షణం చెల్లించాలన్నారు. రైల్వే విమాన ప్రయాణికులకు సీనియర్ సిటిజన్ కన్సెషన్ పునరుద్ధరించాలని, కేంద్ర రాష్ట్ర పెన్షనర్ల కమిషన్ రికవరీ కాలము 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. హాస్పిటల్స్ లో హెల్త్ కార్డు పై క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అమలు చేయాలన్నారు.

# ప్రజాసేవకే కేసన జీవితం అంకితం..

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు - ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ :పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు జీవితమంతా ప్రజాసేవకే అంకితమైందని ఆ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు అన్నారు. కేసన శంకరరావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం శంకరరావు నిరంతరం ఉద్యమిస్తున్నారన్నారు. ప్రభుత్వ వసతి గృహాల సదుపాయాల దగ్గర నుండి జనగణనతో పాటే కులగణనను కేంద్రం చేపట్టాలనే వరకు, అనేక ప్రజా సమస్యలపై గల్లి నుండి ఢిల్లీ వరకు, తన నాయకత్వంలోని బీసీ సంక్షేమ సంఘం ద్వారా పోరాడి, ఎన్నో విజయాలను సాధించారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాపులను బీసీలలో చేర్చి, రిజర్వేషన్ల ఏర్పాటుకు ఉద్దేశించిన మంజునాథన్ కమిషన్‌కు వ్యతిరేకంగా వారు వీరోచితంగా పోరాడారన్నారు. ఓబీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ల కోసం, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళకు సబ్ కోటా కోసం, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కోసం ఉద్యమిస్తూనే ఉన్నారన్నారు. క్రిమిలేయర్ ఎత్తేయాలని, ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండాలని ఇలా జాతీయ, రాష్ట్ర స్థాయిలలో అపరిష్కృతంగా ఉన్న బీసీల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. బీసీల కోసం అభ్యున్నతి కోసం పోరాడుతున్న కేసన శంకరరావు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవున్ని ప్రార్థించామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేశవ్ కుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మనోజ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో సుపరిపాలన..తొలిఅడుగు కార్యక్రమం..

**- హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా అధ్యక్షులు అంజినప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల పరిధిలోని వైబిహళ్లి పంచాయతీ కోనప్పపాలెం, కోడిపల్లి గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా జిల్లా అధ్యక్షులు అంజినప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వారు ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రజలకు వివరించారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలు అందరికీ సక్రమంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా వారు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షులు అంజనప్ప, తెదేపా రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జులు, మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీపీ టిడిపి నాయకులు,, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైయస్ జగన్‌ను కలిసిన ఆలూరు సాంబశివరెడ్డి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మంగళవారం తాడేపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ని కలిసి, తనకు ఈ బాధ్యతలను అప్పగించినందుకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మీడియాతో మాట్లాడుతూ "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దశ నుంచి నేను జగనన్న గారి పాదయాత్రకు, ప్రజా ఉద్యమానికి భాగస్వామిగా ఉన్నాను. ఈరోజు నాకు ఇచ్చిన ఈ నూతన బాధ్యతలు గర్వకారణం మాత్రమే కాదు ౦ పార్టీ పట్ల నా నిబద్ధతను మరింత బలపరిచే బాధ్యతగా చూస్తున్నాను. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నేను పార్టీని రాష్ట్రవ్యాప్తంగా మున్ముందు బలోపేతం చేయడంలో నిబద్ధతతో పనిచేస్తాను. అలాగే, పార్టీకి చెందిన 30 అనుబంధ విభాగాలపై తాత్కాలిక పర్యవేక్షణ బాధ్యతను నిర్వహిస్తూ, వాటి పనితీరును సమీక్షిస్తూ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలలో అవి శక్తివంతంగా పనిచేసేలా మార్గ నిర్దేశం చేయడం నా ప్రథమ కర్తవ్యం. ప్రతి విభాగాన్ని యువజన, మహిళ, విద్యార్థి, కార్మిక, రైతు, మైనారిటీ, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ఎన్ఆర్ఐలు, తదితర విభాగాలు, ప్రజలతో పార్టీకి అనుసంధానం చేసే వేదికలుగా ఉండాలి. ఇవన్నీ కలిసి 2029 ఎన్నికల్లో మా నాయకుడు జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలన్న లక్ష్యం కోసం పనిచేస్తామని ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు.



## మామిడి రైతులకు సూచనలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని వెలిచె లమల గ్రామంలో రైతు వేణుగోపాల్ యొక్క మామిడి తోటలో రైతుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి మాట్లా డుతూ మామిడి తోటలో పంట కోత అనంతరం చేపట్టా ల్సిన చర్యల గురించి వివరించారు. రైతులం దరూ ముందుగా ఎండిన, పురుగు తెగుళ్లు బారిన పడిన కొమ్మలను కత్తిరించి తీసివేసి కాల్చి వేయాలని, తర్వాత గాలి వెలుతురు అన్ని కొమ్మలకు సోకే విధంగా గుబురుగా ఉన్న కొమ్మలు అన్నింటిని కత్తరించి వే యాలన్నారు. కత్తిరిం పులు ముగిసిన వెంటనే యూరియా 2గ్రామల ఒక లీటర్ నీటికి , కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వెను వెంటనే పేడ ఎరువు మరియు రసాయనిక ఎరువులు తగు మోతాదులో చెట్లకు వేసి చెట్లకు నీటి తడులు ఇవ్వడం మొదలు పెట్టవలెను. అదేవిధంగా వ్యవ సాయఅధికారి .లోకేశ్వర రెడ్డి మాట్లాడు తూ వేరుశనగ, వరి పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులకు కందులు మినీ కిట్ లను పంపిణీ చేసి కంది సాగు విధానం గురించి తెలియజే శారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఇఓ హరి తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నాగరాజు యాదవ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ చిలమత్తూరు మండ ల నాయకుడు నాగరాజ్ యాదవ్ పై మండల జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేశారు. 13వ తేదీ సాక్షి పత్రికలో ప్రచురి తమైన ఓ కథనం పై సాక్షి విలేఖరి శ్రీధర్ రెడ్డి పై దుర్భాషలా డుతూ బెదిరింపులకు పాల్పడిన నాగరాజ్ యాదవ్ పై కేసు నమోదు చేసుకో అడ్డంగా శిక్షించాలని జర్నలిస్టులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు.. సమస్యలపై వార్తా కథనాలు ప్రచురించే విలేకరుల పట్ల అధికారాన్ని అడ్డం పెట్టుకొని దాడు లు చేయడం బెదిరిం పులకు పాల్పడడం వంటివి చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎప్పుడు లేని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులను లక్ష్యం గా చేసుకొని బెదిరించ డం దాడులకు పాల్పడడం వంటివి చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి హానిచేకరుస్తుందని ఈ సందర్భంగా విలేకరులు మండి పడ్డారు. వెంటనే నాగరాజు యాదవ్ పై చర్యలు తీసుకుని విలేకరులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఆంజనేయులు ( ఆంధ్ర ప్రభ) , శంకర్ (ప్రజాశక్తి) , నరసింహా రెడ్డి ( విశాలాం ధ్ర)విశ్వనాథ్ (బిగ్ టీవీ) సురేష్ రెడ్డి (సాక్షి టీవీ) పవన్ (వార్త) వనం శ్రీనివాస రెడ్డి(విశాలాంధ్ర) , నారాయణ స్వామి (సూర్య వెలుగు) , నాగార్జున (కాకతీయ), శ్రీధర్ రెడ్డి (సాక్షి) పాల్గొన్నారు.

## మడకశిర సింగల్ విండో డైరెక్టర్‌గా చంద్రశేఖర్ నియామకం



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర ప్రాథమిక వ్యవసాయ సింగల్ విండో డైరెక్టర్ గా సీనియర్ బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ను నియమించారు. మడకశిర సింగల్ విండో సొసైటీ కి పూర్తిస్థాయి కమిటీని సోమవారం ప్రకటించారు. అందులో బిజెపి కోటా నుంచి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్. చంద్రశేఖర్ కి డైరెక్టర్ గా నియమించడంతో నియోజకవర్గ కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వైద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి మధుకర్జి, మడకశిర శాసనసభ్యులు ఎం. ఎస్ .రాజు, మాజీ ఎమ్మెల్సీ, గుండుమల తిప్పేస్వామి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర భారతీయ జనతా పార్టీకి కూటమి నాయకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి సింగల్ విండో డైరెక్టర్ చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రసాయన ఎరువుల కన్నా.. సేంద్రియ ఎరువులు మిన్న

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:పంట సాగులో అధిక మోతాదులో రసాయ న ఎరువులు వినియో గం వలన దుష్పరిణా మాలు ఎదురవుతా యని, భూసార పరిరక్షణ, పర్యావర ణహితమైన సేంద్రియ ఎరువుల వినియో గాన్ని రైతులు చేపట్టాలని పుట్టపర్తి ఏరువాకా కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామ సుబ్బయ్య సూచిం చారు. మంగళవారం మండల పరిధిలోని యాకర్లకుంటపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్య క్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా రామసుబ్బయ్య మాట్లాడుతూ పంట సాగు సమయంలో అనవసరమైన, అధిక మోతాదులో రసాయ న ఎరువుల వినియో గం వలన భూసారం కోల్పోవలసి వస్తుం దని, రసాయనాల వలన రైతులు, వినియోగదారులు అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుంద న్నారు. దీనితోపాటు రసాయ న ఎరువులు పురుగు మందుల వినియోగ వలన సాగు పెట్టుబడి వ్యయం పెరుగుతుంద న్నారు. తక్కువ పెట్టుబడి తో పర్యావ రణానికి, మనిషి ఆరోగ్యానికి ఉపయో గపడే సేంద్రియ ఎరువుల వాడకం వలన భూసారం పెరిగి, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. దుక్కి దున్నే సమ యంలో రసాయన ఎరువులు, పురుగు మందులు తగు మోతాదులో వినియోగించిన, పై



పాటు సమయంలో కాంప్లెక్స్ ఎరువులు వినియోగించిన దుష్పరిణామాలు ఎదురవుతాయన్నారు. ఈ సందర్భంగా రైతులు సాగుచేసిన వేరుశనగ, కంది పంటలను పరిశీలించి వాడికి తీసుకోవాల్సిన సస్యరక్షణ గురించి రైతులకు తెలిపారు. విచక్షణారహి తంగా ఎరువులు పురుగు మందులు వినియోగిం చరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

## వాతావరణం బీమా గడువు పొడిగించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులకు వాతావరణ బీమా గడువు ఆగస్టు 15 వరకు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి .మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లా లో రైతులు వరుస కరువుతో నష్టపోతున్నారని జిల్లాలో నేటికి వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో రైతులు పంటలు వేయడం లేదని, రైతుల దగ్గర డబ్బులు లేకపోవడంతో పంటలు పెట్టుకోవడానికి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మరోపక్క బ్యాంకుల్లో రైతు రుణాలను అసలు వడ్డీతో చెల్లించాలని నిబంధనతో నేటి కూడా రైతులు తమ రుణాలు రెన్యువల్ చేసుకోలేదని తెలిపారు. ఇప్పుడు పంటల బీమా గడువు నేటితో ముగుస్తుందని, వాతావరణ బీమా కోల్పోవాల్సి వస్తుందన్నారు. అసలే కరువులతో అరకొర పండే పంటలకు బీమా సౌకర్యం కూడా లేకపోతే రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని వీటిని దృష్టిలో పెట్టుకొని పంటల బీమా గడువుని ఆగస్టు 15 వరకు పెంచాల్సిన



అవసరం ఉందన్నారు. తక్షణమే పంటల బీమా గడువుని పొడిగించి కరువు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు రాము, రైతు సంఘం నాయకులు వెండి వెంకట రాముడు, రామాంజనేయులు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవత మారెమ్మ ఉత్సవాలు – హాజరైన వైయస్సార్ సిపి నాయకులు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వైబిహల్లి పంచాయితీ కోడిపల్లి, కోనప్ప పాల్యం గ్రామాలలో మంగళవారం గ్రామ దేవతమారెమ్మ ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైయస్సార్సీపీ నాయకులు హనుమంతగౌడ్ పిలుపు మేరకు అమ్మవారి ఉత్సవాలకు వైఎస్ఆర్సిపి రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు, గుడిబండ జడ్పీటీసీ భూతరాజు, జిల్లా వై యస్ఆర్సీపీ నాయకులు జిల్లడకుంట మంజునాథ్ అదేవిధంగా నాయకులు హాజరయ్యారు. అనంతరం వైయస్సార్ సిపి నాయ కుడు హనుమంత గౌడ్ తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన విందు భోజనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నీలకంఠపురం తిప్పేస్వామి, రంగనాథ్, అడ్వకేట్ సురేష్, జిల్లడకుంట విశ్వనాథ్, మంజునాథ్, హనుమంతే గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రంగస్వామి నగర్‌లో బాలిక అదృశ్యం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రంగస్వామి నగర్ లో నివాసముండే శాలిని (17)పీర్ల పండగ ఉత్సవాలను చూసి వస్తానని చెప్పి ఇంటికి సమీపంలో పీర్ల చావిడి వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సిఐ శాంతి లాల్ కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలియజేశారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల వలన పాడైన రోడ్డును పునర్దరించాలని గ్రామస్తుల ధర్నా

నల్లమాడ, మేజర్ న్యూస్ : గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల వల్ల కొండ కింద తండాలో గ్రామం మొత్తం రోడ్లన్నీ పూర్తి గా ధ్వంసం అయ్యా యని, అందుకు నిరస నగా మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యం లో రోడ్డుపై వాహనా లను నిలిపివేసి ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు. రోడ్డు నిర్మాణం పనులు చేపడుతుం డడం వలన గ్రామస్తు లకు అనే అసౌక ర్యాలు గురవుతు న్నామని తెలిపారు. పాడైన రోడ్డును వెంటనే నూతనంగా రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నే గ్రీన్ ఫీల్డ్ హైవే నిరసన కార్యక్రమం నిర్వహించే ప్రదేశానికి వెళ్లి పాడైన రోడ్డును మరమ్మతు చేయిస్తా మని హామీ ఇవ్వ డంతో నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గేమే నాయక్, మంగే నాయక్, బాలాజీ నాయక్ ,శంకర్ నాయక్, బద్దు నాయక్ కమలమ్మ దేవి బాయి, లక్ష్మీ బాయి, నారాయ ణమ్, అలివేలమ్మ, పలువురు మహిళలు యువకులు పాల్గొ న్నారు. వారి నిరసనతో గ్రీన్ ఫీల్డ్ హైవే సంబంధిత పిఆర్ఓ సుధాకర్ రెడ్డి విచ్చేసి మీ గ్రామ రోడ్డు పాడైన ప్రతి చోట తారు వేసి ప్యాచ్ వర్క్ చేస్తామని, హామీ ఇవ్వడం జరిగింది అయితే గ్రామ ప్రజలే మో రోడ్డంతా పూర్తిగా పాడై పోయిదని, మీరు భాధ్యత తీసుకుని మా గిరిజన మారుమూల గ్రామా నికి రోడ్డు వేయించాల ని కోరడం జరిగింది.



## నాలుగు తులాల బంగారు గొలుసు చోరీ.



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని బాలాజీ ఎలక్ట్రికల్ షాప్ యజమాని సుధాకర్ రెడ్డి భార్య రామాంజులమ్మ మెడలో వున్న నాలు గు తులాల బంగారు గొలుసును మంగళ వారం పట్టపగులే గుర్తు తెలియని వ్యక్తులు అపహరిం చినట్లు బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఏయస్ ఐ రఘురాం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని సున్నంపల్లివారిపల్లికి చెందిన భాస్కర్ పై దాడి చేసిన ఇస్మా యిల్ ను మంగళ వారం కొక్కంటి క్రాస్ చెక్‌పోస్ట్ వద్ద అరెస్టు చేసి, అతని వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గోపి తెలిపారు. వివరాలలో కెళితే ఈనెల 11న టి. సదుం గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా, మూత్రవిసర్జనకు వెళుతున్న పూజారి భాస్కర్ అనే వ్యక్తిపై దేవరింటిపల్లి గ్రామానికి చెందిన ఇస్మాయిల్ కట్టెతో తలపై దాడి చేయగా, బాధితుడికి తీవ్ర గాయాలై బెంగళూ రులో హాస్పిటల్ లో చికిత్స పొందుతు న్నాడు. పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

## ముళ్ల కంపలు తొలగింపు




చిలమత్తూరు, మేజర్ న్యూస్: హిందూపురం శాసన సభ్యులు, నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం లో పెద్దిరెడ్డి పల్లి క్రాస్ నుంచి మొతుకుపల్లి వరకు మంగళవారం కంపచె ట్లను తొలగించడం జరిగింది. చాగలేరు పంచాయతీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి ,తెలుగు దేశం నాయకులు సీజీ నరసింహప్ప, బూత్ కన్వీనర్ బాలాజీ జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు వి. వెంకటశివ, మండల కార్యదర్శి మనోహర్, కృష్ణ మూర్తి, కుమార్, గ్రామ పెద్దలు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కూల్ వాహనాలు నిబంధనలను పాటించాలి



గార్లదిన్నె మేజర్ న్యూస్ :ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రతా నియమాలను తప్పక పాటించాలని గార్లదిన్నె ఎస్సై గౌస్ మహమ్మద్ భాష కోరారు. మంగళవారం మండల కేంద్రంలో స్కూల్ బస్సులు భద్రత, వ్యాన్ల రికార్డులు ను ఎస్ఐ గౌస్ సంయుక్తంగా తనిఖీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భం గా తనిఖీలో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుండి పాఠశాలలకు.. విద్యార్థు లను రవాణా చేసేటప్పుడు స్కూల్ బస్సులు పూర్తిస్థాయి కండిషన్ లో ఉండి ఎలాంటి ప్రమా దాలు జరగ కుండా చూసుకోవాలని అన్నారు. వాహ నాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, వాహనాలు నడిపే డ్రైవర్ లో నైపుణ్యం కలిగి ఉండాలని అతివేగంగా వెళ్తే ప్రమాదాలు చోటు చేసుకుంటా యని అన్నారు. విద్యార్థులను ఇంటికి క్షేమంగా తీసుకెళ్తే తల్లిదండ్రులు ఆందోళన చెందరని నిబంధనలు వ్యతిరేకిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ గౌస్ తెలియజేశారు.

## గుండెపోటుతో ఏపీఎస్ఆర్టీసీ చెకింగ్ ఆఫీసర్ మల్లేష్ మృతి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేకులకుంట గ్రామానికి చెందిన ఏపీఎస్ఆర్టీసీ తనిఖీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న దోస లేదు మల్లేష్ విధులు నిర్వహిస్తూ మృతి చెందాడు. వివరాల్లోకెళితే మంగళవారం అనంతపురం నుండి తాడపత్రి కి బయలుదేరిన చెకింగ్ ఆఫీసర్ మల్లేష్ విధులు నిర్వహిస్తూ, చ సమయంలో గుండెపోటు రావడంతో బస్ లో సొమ్మసిల్లి పడిపోయాడు. ప్రయాణికులు కొంతమంది ఆర్టీసీ సిబ్బంది గమనించి సీఆర్టీసీ చేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడం తో కుటుంబ సభ్యుల సహకారంతో అనంతపురం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి ఆఫీసర్ మల్లేష్ అప్పటికే మృతి చెందాడని ధ్రువీకరించారు. స్వగ్రామం రేకులగుంటలో అందరితో కలిసిమెలిసి ఉండే మల్లేష్ మృతి చెందడన్నా విషయం గ్రామస్తులను కలిచి వేసింది. ఈయన అంత్యక్రియలు రేకులకుంటలో నిర్వహించనున్నారు.

# జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక కారుపై దాడి ఘటన చాలా దుర్మార్గమైన చర్య

### – అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : గుడివాడలో 3 రోజుల కింద జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక కారు పై దాడి ఘటన చాలా దుర్మార్గమైన దుశ్చర్య అని హిందూపురం వైసిపి ఇంచార్జ్ టిఎన్ దీపికమ్మ అన్నారు. మంగళవారం చిలమ త్తూరులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమా లలు వేసి నివాళుల ర్పించి, బీసీ మహిళ పై జరిగిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా హిందూ పురం నియోజకవర్గ ఇంచార్జ్ దీపికమ్మ మాట్లాడుతూ బీసీ మహిళ అని కూడా చూడకుండా ఆమె పార్టీ కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తుండగా టిడిపి, జనసేన గూండాలు ఆమె కారు పై దాడి చేయడం చాలా సిగ్గు చేటన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మహిళ లకు రక్షణ కరువైం దని, టిడిపి గుండాలు జిల్లా ప్రథమ మహిళ అయిన జడ్పీ చైర్ పర్సన్ మీదే దాడికి పాల్పడితే, ఇక సామాన్య మహిళలకు రక్షణ ఎక్కడుంది, ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. మహిళ లపై దాడి చేసే హీన సంస్కృతిని చంద్రబా బు ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోంది, చంద్రబాబు పాలన మహిళల పాలిట నరకాసుర పాలనలా మారిందని విమర్శిం చారు. గతంలో ఆడ పిల్లల మీద చేయి వేస్తే అదే చివరి రోజు అవుతున్న చంద్రబా బు, టిడిపి గుండాలు మహిళలపై ఇంత రెచ్చిపోతున్న ఎందు కు పట్టించుకోవడం లేదన్నారు. సిఎం చంద్రబాబు ఇప్పుడైనా మా పార్టీ వారిపై కక్షపూరిత ధోరణి మానుకొని ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగ మణి, మండల కన్వీనర్ రామకృ ష్ణారెడ్డి, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రెటరీ సురేష్ రెడ్డి, నియోజ కవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కవితా రెడ్డి, కౌన్సిలర్ షాజియా, నియోజ కవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షురాలు సిద్దగంగమ్మ, పలు వురు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ చేయిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

### – రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ డిమాండ్



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని చెరు వు వాండ్లపల్లి కొత్తపల్లి గ్రామాల సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు బ్లాస్టింగ్ నిర్వహించడం వలన అధిక మోతాదులలో శబ్దాలు వచ్చి గ్రామ పరిసరాలలో పెద్ద పెద్ద బండ రాళ్లు పడడంతో గ్రామస్తులు భయభ్రాం తులకు గురవుతు న్నారు. దీనిపైన ఉన్నతాధికారుల విచారణ చేసిచర్యలు చేపట్టాలని రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు మల్లెల గంగాధర్, చంద్ర నాయుడులు విలేకరుల సమావేశం లో పేర్కొన్నారు. వృద్ధులు, మహిళలు ఈ బ్లాస్టింగ్ వలన భయ భ్రాంతులకు గురవుతున్నారని, కనీస సమాచారం ఇవ్వకుండా బ్లాస్టింగ్ చేయడం చట్ట విరుద్ధ మన్నారు. వన్యప్రాణు లకు హాని తలపెట్టే విధంగా బ్లాస్టింగ్లు నిర్వహించడం కాంట్రా క్టర్లు అనైతికమని వారు మండిపడ్డారు. వెంటనే చర్యలు తీసు కోవాలని లేనిపక్షంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు ఘాటుగా హెచ్చరిం చారు.

## పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు



తాడిపత్రి మేజర్ న్యూస్:వికసిత భారతదేశపు అమృతకాలం సేవ,సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డు నందు మంగళవారం బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఆయన ప్రవేశపెట్టినటువంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం పట్టణ ప్రజలు నరేంద్ర మోడీ పరిపాలన చాలా బాగుందని, ముఖ్యంగా దేశ భద్రత విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చాలా బాగున్నాయని తెలియజేశారు. అలాగే ఆపరేషన్ సింధూర్ విషయం లో ఆయన చూపినటువంటి ధైర్య సాహసాలు, అలాగే మా వ్యాపారస్తుల కోసం ఆయన ప్రవేశపెట్టినటువంటి ముద్ర లోన్ పథకం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం,చాలా బాగున్నాయని తెలిపారు. ఇంకా 10,15 సంవత్సరాల కాలం పాటు ఈ దేశానికి ఆయన సేవలు అందించాలని హర్షం వ్యక్తం చేసినట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి అధ్యక్షులు కృష్ణ మోహన్ రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు, చెన్న రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు సింగరి తేజ, ఓబుల్ రెడ్డి, భీమలింగేశ్వరా రెడ్డి, రాజారెడ్డి,బాలాజీ, పాల్గొన్నారు.

## అటెండర్ భూమి రెడ్డి శివారెడ్డి మృతి పట్ల సంతాపం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతికవిశ్వవిద్యాలయం అనంతపురం ఎక్సామినేషన్ సెక్షన్‌లో అటెండర్ గా పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి భూమిరెడ్డి శివా రెడ్డి మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, బి. శివారెడ్డి సంతాప సభ లో మాట్లాడుతూ బి. శివా రెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధ పడుతూ మరణించడం జరిగినది. ఇతనికి భార్య, ఒక బిడ్డ, ఒక కొడుకు ఉన్నారని, ఈయన యూనివర్సిటీ నందు 15 సంవత్సరములుగా ఎక్సామినేషన్ సెక్షన్ లో అటెండర్ గా ఎన్నో సేవలందించారని తెలిపారు. మంచి వ్యక్తి, ధైర్యశాలి, ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తిత్వం గల మనిషి, అందరికి సహాయం చేసే మనస్తత్వం గల వ్యక్తి అకస్మాత్తుగా మన అందరికి దూరం కావడం చాలా భాధకరమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

సంతాప సభ కార్యక్రమంలో డైరెక్టర్లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలిపి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని యూనివర్సిటి ఉద్యోగులు అందరు కలిసి 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.



## రైతుల కోసం గోడౌన్ ప్రారంభోత్సవం

### - ప్రారంభించనున్న ఎమ్మెల్యే జేసీ

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో రైతుల కోసం గోడౌను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించనున్నారు. తాడిపత్రి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో రూమ్ నెం-37 ను ఈనెల 18న శుక్రవారం ఉ-10:30గం ప్రారంభిస్తున్నట్లు డైరెక్టర్లు జనార్ధన్ నాయుడు, సూర్యప్రకాశ్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కా వును ఈ కార్యక్రమానికి తాడిపత్రి మండల పరిధిలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సహాయం



తాడిపత్రి మేయర్ న్యూస్:ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో క్యాన్సర్ పేషెంట్ ఆర్థిక సహాయం అందించారు.యాడికి మండలంలోని లక్ష్మంపల్లి సచివాలయం నందు వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మల్లికార్జున కి క్యాన్సర్ రావడంతో హైదరాబాదులోని బసవతారకం హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటున్నారు. ఆయనకి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవ సంస్థ అండగా నిలుస్తూ వారి పెదనాన్న నాగరాజు కి 15 వేలు రూపాయలు ఇవ్వడం జరిగింది.
సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ.. మా సంస్థ ఎల్లప్పుడూ పేదవారికి వైద్య కొరకు చేతనైన ఆర్థిక సహాయం అందించడంలో ముందుంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామాంజనేయులు ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, కన్వీనర్ శ్రీహరి, ట్రెజరర్ రంగయ్య, ఉపాధ్యక్షులు కరుణాకర్, కుమారస్వామి, నాగభూషణరావు మహిళా అధ్యక్షురాలు గోమతి సభ్యులు మహమ్మద్ రఫీ, రంగేశ్వరి ఉమామహేశ్వరి మదన్మోహన్ పాల్గొన్నారు.

## రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని నెలలుగా ఏడు బైకుల మిస్సింగ్ ..కేసు నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొన్ని నెలల క్రితం గవర్నమెంట్ హాస్పిటల్ ,హమాలీ కాలనీ, హౌసింగ్ బోర్డు,రుచి రెస్టారెంట్, సమీపంలో బైకులు చోరీ అయ్యాయి వారి ఫిర్యాదు మేరకు నిన్నటి దినం, రెండు రోజుల క్రితం, మొత్తం 7 బైకులు చోరీ అయినట్లు రెండో పట్టణ పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు. గత కొన్ని నెలలుగా బైక్ దొంగలు చోరీ చేసరన్న సమాచారంతో వారం రోజుల క్రితం ముగ్గురు దొంగలను రెండు పట్టణ పోలీసులు అదుపులో తీసుకొని విచారించినట్లు సమాచారం. వారి వద్ద నుంచి భారీ స్థాయిలో బైక్లను రికవరీ చేస్తున్నట్లు సమాచారం.

## గురుకుల అధ్యాపకులు షేక్షావలికి సన్మానం

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ గురుకుల పాఠశాల యందు తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేసిన డి. షేక్షావలి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల యందు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సమన్వయ అధికారి విజయలక్ష్మి ప్రిన్సిపల్ వెంకట్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం శేక్షావలి నిరంతరం తనకు అనేక రకాలుగా సలహాలు ఇచ్చి విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలియజేశారు. అనంతపురం జిల్లా సమన్వయ అధికారి మాట్లాడుతూ అనేక సంవత్సరములు అనంతపురం జిల్లాలో విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం విద్యార్థుల కోసమే శ్రమించి కృషి చేశారని శేక్షావలి గురించి తెలియజేశారు. ఈ సమావేశము నందు ఉరవకొండ ఏ ఎస్ డబ్ల్యూ మస్తాన్, వైస్ ప్రిన్సిపల్ రాజేష్ సుందర్ రావు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయ బృందము మరియు కనేకల్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని షేక్షావలి ని ఘనంగా సన్మానించారు. ఈ పాఠశాల నుండి వివిధ పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, రామకృష్ణారెడ్డి, చలపతి ను కూడా వీడ్కోలు సమావేశం నిర్వహించి వారిని కూడా సన్మానించడం జరిగింది.



## ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండలం చింతకాయమంద గ్రామంలో ప్రజాసంక్షేమం కాంక్షిస్తూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, కర పత్రాలు పంపిణీ చేస్తూ, సుపరిపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ చింతకాయమంద గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 10 లక్షల రూపాయల వ్యయంతో రెండు సీసీ రోడ్లను,14 లక్షల రూపాయల వ్యయంతో 8 గోకులం షెడ్లను నిర్మించినట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం భూముల రీ సర్వే పేరుతో పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా సంబంధంలేని భూములకు ఆధార్ కార్డులుకు లింక్ చేయడంతో అర్హులుకు తల్లికి వందనం, అన్నదాత



సుఖీభవ, తదితర పథకాలు దూరమయ్యేలా చేసిందని, అర్హులు సంబంధించిన అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి, సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించండి

### - కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు మొదలుకుని రైతన్నల వరకు అందరూ మోసపోయారు...
### - జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రాంరెడ్డి - ప్రజల్లో ఉంటూ..ప్రజల పక్షాన నిలుద్దాం..
### - అక్రమ కేసులకు ఎవ్వరూ భయపడకండి - సాకే శైలజనాథ్

గార్లదిన్నె మేజర్ న్యూస్: మండలం పరిధిలోని కల్లూరు నందు గల స్టార్ కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి డా.శైలజానాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రీ కాలింగ్ చంద్ర బాబు మేనిఫెస్టో' కార్యక్రమంకు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఇతర నేతలు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ వై నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, కుంచం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్యాక్ హౌస్ ఏర్పాటు ఉద్యాన పంటలకు తోడ్పాటు

### - ప్యాక్ హౌస్‌ను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకం రైతులకు సమగ్ర మిషన్ పథకం కింద రాయితీతో మంజూరు చేస్తున్న ప్యాక్ హౌస్ సదుపాయం ఉద్యాన పంటల సాగుకు ఎంతో ప్రోత్సాహకంగా నిలుస్తోందని జిల్లా ఉద్యాన శాఖ అధికారిని ఉమాదేవి అన్నారు. మండలంలోని రాకెట్ల, మైలారం పల్లి గ్రామాల్లో రైతులు నెట్టెం అనిల్ బాబు, పయ్యావుల భారతి కి మంజూరై నిర్మాణాలు పూర్తి చేసుకున్న ప్యాక్ హౌస్ లను జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి, ఉద్యాన అధికారిని యామినితో కలిసి మంగళవారం పరిశీలించారు. ప్యాక్ హౌస్ నిర్మాణ పనులకు సంబంధించి దస్త్రాలను ఆమె పరిశీలించారు. ఉద్యాన రైతులకు తోడ్పాటు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్యాక్ హౌస్ ఏర్పాటుకు రూ. 2లక్షల రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో కాయలను శుభ్రపరచుట, నిల్వ చేయుట, ప్యాకింగ్, గ్రేడింగ్ చేయుటకు ఎంతో వెసులుబాటు ఉంటుందని జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి తెలిపారు. రైతు నెట్టెం వెంకటరమణ మాట్లాడుతూ ఇక్కడ అల్ల నేరేడు, అశ్వగంధం, ఎర్రచందనం, ఉసిరి తదితర ఉద్యాన



పంటలను సాగు చేస్తున్నామని, వాటి ఉత్పత్తులు మెరుగ్గా, నాణ్యతగా ఉంచుకొని, గిట్టుబాటు ధర వచ్చేవరకు నిల్వ చేసుకునేందుకు ప్యాక్ హౌస్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యాన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ రామ్మూర్తి, రైతు పయ్యావుల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## రాయలచెరువులో వరల్డ్ యూత్ డే కార్యక్రమం




యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి రాయలచెరువు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు డేనియల్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ దినోత్సవము 2025 కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వృత్తి విద్యలో క్విజ్, డ్రాయింగ్, రోల్ ప్లే, వ్యాసాలు. స్పీచ్ విడిభాగాల విశదీకరణ గురించి కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, వృత్తి విద్యా శిక్షకులు వీరభద్ర, శిరీష ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు.

## పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: భూగర్భజలాలు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయి. సాగునీళ్లు అందక వారుతున్న పంటలను చూసి రైతు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయం కోసంసాగునీరు అందించడానికి 20 లక్షలు సొంత నిధులు కేటాయించి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పెద్దవడుగూరు ప్రధాన కాలువ నుంచి యాడికి బ్రాంచ్ కెనాల్ వరకు జరుగుతున్న ఉడికితే పనులను క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కేటాయింపు సమయానికి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ పూడికతీత ద్వారా పెద్దవడుగూరు కాలువ నుండి క్రిష్టిపాడు హెడ్ రెగ్యులేటర్, రాయలచెరువు, యాడికి మండలంలోని వ్యవసాయ ఆధారిత భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.